www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

విలేకరులు కావలెను

18సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల, మండలాల వారీగా విలేకరులు కావలెను..

★ ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నంబర్ ★

సెల్ నెంబర్: 9951494039

సంపుటి : 17 | సంచిక : 219 | శనివారం 10.10.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-



## ట్రంప్‌కు మళ్లీ నిరాశ..

**భారత సంతతి మహిళకు నోబెల్ శాంతి పురస్కారం**

మానవ హక్కుల పరిరక్షణకు నవీ పిళ్లై విశేష కృషి

**తమిళ మూలాలు.. ప్రపంచవ్యాప్త గుర్తింపు.. నవీ పిళ్లైకి గౌరవం**

- భారతీయ మూలాలున్న నవీ పిళ్లైకి నోబెల్ శాంతి పురస్కారం
- మానవ హక్కుల పోరాటానికి నవీ పిళ్లైకి అరుదైన గౌరవం
- అంతర్జాతీయ చట్టాల ప్రోత్సాహానికి నోబెల్ శాంతి పురస్కారం
- తమిళ మూలాలు.. దక్షిణాఫ్రికా నుంచి నోబెల్ శాంతి గౌరవం

02

## జేడీ వాన్స్ వ్యాఖ్యలపై భారత్ ఫైర్..



**హెచ్-1బీ వీసాదారులపై వ్యాఖ్యలు.. అమెరికాకు భారత్ కౌంటర్**

అమెరికా వ్యాఖ్యలపై దౌత్యపరంగా స్పందించిన భారత విదేశాంగ శాఖ

- జేడీ వాన్స్ వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం
- హెచ్-1బీ వీసాదారులపై వ్యాఖ్యలు.. అమెరికాకు భారత్ కౌంటర్
- భారతీయ ఐటీ నిపుణుల సేవలను విస్మరించొద్దు.. భారత్
- వాన్స్ వ్యాఖ్యలు అనవసరం.. భారత్ తీవ్ర అసంతృప్తి
- హెచ్-1బీ వీసాలపై వివాదం.. భారత్ ఘాటు స్పందన
- భారతీయ నిపుణులతో ఇరు దేశాలకు ప్రయోజనం.. భారత్
- వాన్స్ వ్యాఖ్యలు ఇరు దేశాల ప్రయోజనాలకు విఘాతం

02

# ఎల్‌నినో గండం...

## 12న మంత్రులతో సీఎం భేటీ

**235 మండలాల్లో వర్షాభావం.. అప్రమత్తమైన ప్రభుత్వం**

**కరువు నివారణకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీ**

కరువు పరిస్థితులపై అఖిలపక్ష భేటీకి సన్నాహాలు

ఎండుతున్న పంటలకు ఊరట కల్పించేలా సర్కారు యోచన

- రాష్ట్రంలో వర్షాభావంపై సీఎం ప్రత్యేక సమీక్ష
- ఎల్‌నినో ప్రభావం.. 12న మంత్రులతో సీఎం భేటీ
- రైతులకు అండగా నిలిచేందుకు సర్కారు కార్యాచరణ
- 235 మండలాల్లో వర్షాభావం.. అప్రమత్తమైన ప్రభుత్వం
- కరువు నివారణకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీ
- వర్షాల లోటుపై మంత్రులతో రేవంత్ రెడ్డి చర్చ
- రైతుల ఉపశమన చర్యలపై సీఎం కీలక సమీక్ష
- వర్షాభావ ప్రాంతాలకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం
- సాగునీరు, తాగునీటిపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- కరువు పరిస్థితులపై అఖిలపక్ష భేటీకి సన్నాహాలు

03




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో దృష్టి సారించారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులపై చర్చించేందుకు ఈనెల 12న మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడం, దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో ప్రధానంగా వర్షపాతం తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి అండగా నిలిచేందుకు చేపట్టాల్సిన తక్షణ సహాయక చర్యలపై సీఎం సమీక్షించనున్నారు.

**కీలక అంశాలపై సమీక్ష..**

సమావేశంలో ప్రాథమికంగా వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులలో నీటి లభ్యత, తాగునీటి సరఫరా, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగిన విద్యుత్ డిమాండ్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనూ కరువు పరిస్థితులపై లోతుగా చర్చించిన సంగతి తెలిసిందే.




**సీజేపీ ఢిల్లీ ఆందోళనలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..**

ఢిల్లీ నిరసనలతో 57 మెట్రో స్టేషన్లు మూసివేత

- సీజేపీ ఆందోళనలపై సుప్రీంకోర్టులో కీలక విచారణ
- నిరసన హక్కులు, ఆంక్షలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు
- సీఈసీ రాజీనామా, ఎస్ఐఆర్ రద్దుకు సీజేపీ డిమాండ్
- ఢిల్లీ ఆంక్షలపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- నిరసనలకు అనుమతి నిరాకరణ.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన సీజేపీ

02

## హక్కు ఉంది.. కానీ చట్ట పరిధిలోనే

ప్రజల హక్కులా? భద్రతా ఆంక్షలా?

ఢిల్లీలో సీజేపీ నిరసనల నేపథ్యంలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత, పలు రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, SIR ప్రక్రియను రద్దు చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. నిరసన తెలిపే హక్కును సమర్థించిన సుప్రీంకోర్టు, ప్రజల హక్కులు, భద్రతా ఆంక్షల మధ్య సమతుల్యం అవసరమని పేర్కొంది.




## 34 వేల టికెట్లు అందుబాటులోకి!

**ఉప్పల్‌లో భారత్-వెస్టిండీస్ టీ20 పోరు..**

- ఉప్పల్ టీ20 మ్యాచ్‌కు విద్యార్థులకు ఉచిత ప్రవేశం
- రూ.750 నుంచి రూ.20 వేల వరకు టికెట్ ధరలు
- టీ20 మ్యాచ్‌కు 4,500 వాహనాల పార్కింగ్ సదుపాయం
- మ్యాచ్‌కు ముందే చేరుకోండి.. మెట్రోలో రావాలని సూచన

02

## హైదరాబాద్‌లో దారుణం..

వైద్యం చేయించే స్థోమతలేక బిడ్డను హుస్సేన్ సాగర్‌లో విసిరేసిన తల్లి

- వైద్యం చేయించలేని పేదరికం.. హుస్సేన్ సాగర్‌లో చిన్నారి
- కూతురిని సాగర్‌లోకి విసిరేసిన తల్లి.. ఆటో డ్రైవర్ రక్షణ

02






# సరిహద్దులు మార్చడం కాదు

- సిద్దిపేట చరిత్రలో కేసీఆర్ పేరు చిరస్థాయిగా
- మాట ఇచ్చారు.. జిల్లా చేసి చూపించారు కేసీఆర్
- కేసీఆర్ విజన్.. సిద్దిపేట అభివృద్ధికి దిక్సూచి
- బీఆర్ఎస్ పాలనలో సిద్దిపేటకు ప్రత్యేక గుర్తింపు
- సిద్దిపేట జిల్లా కలను సాకారం చేసిన నాయకత్వం
- సిద్దిపేట ప్రగతిలో బీఆర్ఎస్ పాలన ముద్ర

03

సిద్దిపేట అభివృద్ధికి కేసీఆర్ దూరదృష్టే పునాది

## జీవో 59 బాధితులకు

# బిగ్ రిలీఫ్..

**500 గజాల లోపు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ**

22ఏ సమస్యలపై ఫాస్ట్‌ట్రాక్ చర్యలు..



- జీవో 59 దరఖాస్తులకు నెల రోజుల్లో పరిష్కారం
- 22ఏ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
- పెండింగ్ దరఖాస్తులపై పొంగులేటి కీలక ఆదేశాలు
- 500 గజాల లోపు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు చర్యలు
- జీవో 59 దరఖాస్తుల పరిష్కారానికి కలెక్టర్లకు ఆదేశాలు
- 22ఏ సమస్యలపై ఫాస్ట్‌ట్రాక్ చర్యలు.. మరో ఉత్తర్వు జారీ
- ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు మోక్షం
- భూ క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా చర్యలు

03



# జంతర్ మంతర్ వద్ద నిరసనకు బ్రేక్

సీఈసీ వ్యతిరేక నిరసనలకు పోలీసుల నో

**20 వేల మంది భద్రతా సిబ్బంది మోహరింపు**

- మెట్రో స్టేషన్లు, సరిహద్దుల్లో కట్టుదిట్టమైన తనిఖీలు
- శాంతిభద్రతలపై అమిత్ షా ప్రత్యక్ష పర్యవేక్షణ
- జంతర్ మంతర్ వైపు వెళ్లే మార్గాల్లో ఆంక్షలు
- నిరసనల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు.. ప్రజలకు సూచనలు
- ఢిల్లీలో భద్రతపై అమిత్ షా సమీక్ష

03

# హైదరాబాద్‌లో దారుణం..

**హిమాయత్ నగర్,ఫ్లాష్ ఇండియా :** పేదరికం.. ఆర్థిక ఇబ్బందులు.. కూతురి అనారోగ్యానికి వైద్యం చేయించలేని నిస్సహాయత.. ఇవన్నీ ఓ తల్లిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశాయి. చివరకు ఆ బాధలో ఆరేళ్ల చిన్నారిని హుస్సేన్ సాగర్‌లోకి విసిరేసిన ఘటన కలకలం రేపింది. అయితే, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఓ ఆటో డ్రైవర్ మానవత్వంతో స్పందించి, వెంటనే నీటిలోకి దూకి చిన్నారి ప్రాణాలను కాపాడాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయినపల్లిలోని హస్మత్‌పేట్‌కు చెందిన షబానా తన భర్త వదిలేయడంతో ఇద్దరు కూతుళ్లను ఒంటరిగా పోషిస్తోంది. ఇళ్లల్లో పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. చాలీచాలని ఆదాయంతో ఇద్దరు పిల్లలను పెంచుతూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో ఆమె రెండో కూతురు రుక్సానా (6) పేగు ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతోంది. చిన్నారికి వైద్యం చేయించేందుకు అవసరమైన డబ్బులు లేక షబానా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కూతురి అనారోగ్యానికి చికిత్స చేయించే స్థోమత లేకపోవడంతో షబానా తీవ్ర నిస్సహాయతకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రుక్సానాను హుస్సేన్ సాగర్‌లోకి విసిరేసింది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఓ ఆటో డ్రైవర్ ఈ ఘటనను గమనించాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే నీటిలోకి దూకి చిన్నారిని రక్షించాడు. సకాలంలో స్పందించడంతో రుక్సానా ప్రాణాలతో బయటపడింది. ఘటన అనంతరం చిన్నారిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రుక్సానా అక్కడ చికిత్స పొందుతోంది. కూతురి ప్రాణాలకు ముప్పు కలిగించేలా తల్లి తీసుకున్న నిర్ణయం ఆందోళన కలిగిస్తుండగా, ప్రమాదాన్ని గమనించిన వెంటనే స్పందించి చిన్నారిని కాపాడిన ఆటో డ్రైవర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# 34 వేల టికెట్లు అందుబాటులోకి!

**ఉప్పల్,ఫ్లాష్ ఇండియా :** భారత్--వెస్టిండీస్ జట్ల మధ్య ఈ నెల 14న ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హెచ్‌సీఏ కార్యదర్శి ఎం. జీవన్‌రెడ్డి, స్పోర్ట్స్ పర్సన్ శశి నారాయణ్, సీఈఓ ఇంతియాజ్ ఖాన్ మ్యాచ్ ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. మ్యాచ్ కోసం మొత్తం 34 వేల టికెట్లను అందుబాటులో ఉంచినట్లు హెచ్‌సీఏ కార్యదర్శి జీవన్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 12 వేల టికెట్లు విక్రయించినట్లు పేర్కొన్నారు. టికెట్ ధరలు రూ.750 నుంచి రూ.20 వేల వరకు ఉన్నాయని, ఒక్కొక్కరు గరిష్ఠంగా నాలుగు టికెట్లు కొనుగోలు చేయవచ్చని వెల్లడించారు.

**విద్యార్థులకు ఉచిత ప్రవేశం**

మ్యాచ్ వీక్షణ కోసం మరో 5 వేల ఉచిత ప్రవేశ పాసులను కేటాయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా 2,500 మంది పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మ్యాచ్ చూసే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ అధికారుల విద్యార్థుల కోసం 250 పాసులు కేటాయించినట్లు వెల్లడించారు.

**పార్కింగ్, భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు**

మ్యాచ్ కోసం రెండు కొత్త పిచ్‌లను సిద్ధం చేసినట్లు హెచ్‌సీఏ నిర్వాహకులు తెలిపారు. స్టేడియం పరిసరాల్లో సుమారు 4,500 వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లడ్‌లైట్లు, అగ్నిమాపక భద్రత, ప్రేక్షకులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అపోలో ఆసుపత్రులతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వివరించారు.

**పర్యావరణ పరిరక్షణకు చర్యలు**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను వేరు చేసి పునర్వినియోగానికి చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం సహకారంతో 'క్లీన్ క్రికెట్ ఇనిషియేటివ్'లో భాగంగా పర్యావరణహిత చర్యలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**మెట్రోలో రావాలని సూచన**

మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్, మల్కాజిగిరి నగరపాలక సంస్థతో పాటు ఇతర శాఖల సమన్వయంతో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేస్తున్నట్లు హెచ్‌సీఏ నిర్వాహకులు వెల్లడించారు. ప్రేక్షకులు మ్యాచ్ ప్రారంభానికి కనీసం రెండు గంటల ముందే స్టేడియానికి చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మెట్రో రైలులో ప్రయాణించడాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు.

# పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





**మహాదేవపూర్,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు రఘు నాయక్, శ్రావణ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే గొప్ప సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఉపాధ్యాయులు వివరించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ పూల సోయగాలతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, ఆచార వ్యవహారాల పట్ల ఆసక్తిని కనబరిచారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐకమత్యం, ప్రకృతి పట్ల ప్రేమాభిమానాలు పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. వేడుకలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.



# ట్రంప్‌కు మళ్లీ నిరాశ..

## భారత సంతతి మహిళకు నోబెల్ శాంతి పురస్కారం

**ఢిల్లీ :** భారత సంతతి మహిళను నోబెల్ శాంతి పురస్కారం వరించింది. దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది నవనీతం "నవి" పిళ్లై 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నారు. 1941లో డర్బన్‌లోని భారతీయ సంతతి కుటుంబంలో జన్మించిన పిళ్లై, అపార్థైడ్ (జాతి వివక్ష) పాలనలోనే పెరిగి పెద్దయ్యారు. ఆ పరిస్థితులను అధిగమించి, దక్షిణాఫ్రికాలో లా ప్రాక్టీస్ చేసిన తొలి భారతీయ సంతతి మహిళల్లో ఒకరిగా ఆమె చరిత్ర సృష్టించారు. తన వృత్తిపరమైన ప్రస్థానంలో ఆమె వర్ణవివక్ష వ్యతిరేక పోరాటకర్తల తరపున వాదించడంతో పాటు ఖైదీల పట్ల జరిగే వివక్షాపూరిత విధానాలకు వ్యతిరేకంగా పోరాడారు. వర్ణవివక్ష ముగిసిన తర్వాత.. ఆమె రువాండా అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌లో న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ సమయంలో లైంగిక దాడి (రేప్)ని జాతిసంహారం (జెనోసైడ్) చర్యగా గుర్తించే చారిత్రాత్మక చట్టపరమైన తీర్పును వెలువరించడంలో పిళ్లై కీలక పాత్ర పోషించారు. ఆ తదనంతరం ఆమె అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం న్యాయమూర్తిగా, అలాగే 2008 నుండి 2014 వరకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గా సేవలు అందించారు. ఇటీవల కాలంలో, ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రాంతాలలో మానవ హక్కుల ఉల్లంఘనలపై విచారణ జరిపిన ఐరాస కమిషన్‌కు ఆమె అధ్యక్షత వహించారు.

# న్యూఢిల్లీలో ఇంటర్నెట్ సేవల నిలిపివేత..



**ఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రేపు(అక్టోబర్ 10)న సీజేపీ నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో మొబైల్ ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తూ కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ ఘటనల నివారణ చర్యల్లో భాగంగా జనపథ్-కర్తవ్యపథ్ క్రాసింగ్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 4 కిలోమీటర్ల వ్యాసార్థం (రేడియస్) పరిధిలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసేందుకు హోం శాఖ అధికారిక ఆమోదం తెలిపింది. ఈ తాత్కాలిక ఆంక్షలు అక్టోబర్ 9 రాత్రి 10 గంటల నుండి ప్రారంభమై, అక్టోబర్ 10 రాత్రి 10 గంటల వరకు వరుసగా 24 గంటల పాటు పూర్తి స్థాయిలో అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నిర్దేశిత ప్రాంత పరిధిలో అన్ని రకాల మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బ్రాడ్‌బ్యాండ్ సంబంధిత సాంకేతిక పరిజ్ఞాన సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని సంబంధిత టెలికాం ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. నిరసనలు, ఇతర సున్నితమైన భద్రతా కారణాల దృష్ట్యా పుకార్లు, తప్పుడు సమాచారం వేగంగా వ్యాపించకుండా నియంత్రించేందుకే ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దేశ రాజధాని నడిబొడ్డున వీవీఐపీ కదలికలు అధికంగా ఉండే అత్యంత సున్నితమైన ప్రాంతంలో 24 గంటల పాటు నెట్ సేవలు నిలిచిపోనుండటంతో భద్రతా బలగాలు గట్టి నిఘా ఏర్పాటు చేశాయి.

# జేడీ వాన్స్ వ్యాఖ్యలపై భారత్ ఫైర్..

**న్యూఢిల్లీ:** హెచ్1-బీ వీసాదారులను ఒప్పంద సేవకులు అంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలను ఇండియా తీవ్రంగా ఖండించింది. జేడీ వాన్స్ వ్యాఖ్యలు అనవసరమైనవి, తీవ్రంగా కలచివేసేవిగా అభివర్ణించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ శుక్రవారం (అక్టోబర్ 09) స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు, అక్కడి సాంకేతిక ఆవిష్కరణలకు భారతీయ ఐటీ నిపుణులు అందిస్తున్న ఎనలేని సహకారాన్ని వాన్స్ కామెంట్స్ పూర్తిగా విస్మరించాయని అసంతృప్తి వ్యక్తం చేసింది. నిపుణులైన కార్మికుల రాకపోకలు రెండు దేశాలకూ మేలు చేస్తాయని హితవు పలికింది. వాన్స్ వ్యాఖ్యలు ఇరుదేశాల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేసింది. పెర్మ్ దరఖాస్తుల నిలిపివేత అనేది కేవలం గ్రీన్ కార్డ్ ప్రక్రియపై మాత్రమే కొంత మేర ప్రభావం చూపుతుందని తెలిపింది. ఈ నిర్ణయంతో ప్రస్తుత హెచ్1-బి వీసాల చెల్లుబాటుకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేసింది.

**అసలు వాన్స్ ఏమన్నారంటే..?**

విదేశీ ఉద్యోగుల గ్రీన్ కార్డ్ జారీకి కీలకమైన 'పెర్మ్' ప్రోగ్రామ్ నుంచి ఇండియన్ ఐటీ కంపెనీలను అమెరికా సస్పెండ్ చేసింది. గ్రీన్ కార్డ్ నిబంధనలను ఉల్లంఘించడం, మోసం ఆరోపణల నేపథ్యంలో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, క్యాప్ జెమినీ సంస్థలను తొలగించింది. వైట్ హౌస్లో జరిగిన మీడియా సమావేశంలో అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఐటీ కంపెనీలు అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో తక్కువ వేతనాలకే విదేశాల నుంచి ఒప్పంద సేవకులను తీసుకువస్తున్నాయని, ఈ వీసా విధానంలో భారీ మోసం జరుగుతోందని ఆరోపించారు. "మైక్రోసాఫ్ట్ ఒక అద్భుతమైన అమెరికన్ కంపెనీ. ఆ సంస్థ ఎదగాలని మేం కోరుకుంటున్నాం. కానీ, అది తోటి అమెరికన్లకు ఉద్యోగాలు కల్పిస్తూ ఎదగాలి. 'అమెరికన్లకే మొదటి ప్రాధాన్యం' అనేదే మా విధానం" అని తేల్చిచెప్పారు. అమెరికా గ్రీన్ కార్డ్ సిస్టమ్‌ను మైక్రోసాఫ్ట్ తీవ్రంగా దుర్వినియోగం చేసిందని వాన్స్ ఆరోపించారు. నిబంధనల ప్రకారం.. ఏదైనా ఉద్యోగానికి స్థానిక అమెరికన్ పౌరులు దొరకనప్పుడు మాత్రమే కంపెనీలు విదేశీయులకు గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అయితే, మైక్రోసాఫ్ట్ గతేడాది 6 వేల మంది స్థానిక అమెరికన్ ఉద్యోగులను తొలగించి, అదే సమయంలో 6,300 హెచ్-1బి వీసాలు, దాదాపు 3 వేల గ్రీన్ కార్డులను పొందిందని, స్థానిక ఉద్యోగుల స్థానంలో విదేశీయులను తక్కువ వేతనాలకు నియమించుకుందని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

**హెచ్1 బీ వీసాలపై ప్రభావం లేదు**

హెచ్-1బీ వీసాలను కంపెనీలు ఇప్పటికీ స్పాన్సర్ చేయొచ్చు. ఈ సస్పెన్షన్ హెచ్-1బీ వీసాలపై పడలేదు. ఇది కేవలం గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాస హోదా) దరఖాస్తు ప్రక్రియకు మాత్రమే పరిమితమైంది. అమెరికా ప్రభుత్వం 'పెర్మ్' (ప్రోగ్రామ్ ఎలక్ట్రానిక్ రివ్యూ మేనేజ్మెంట్) అనే లేబర్ సర్టిఫికేషన్ ప్రక్రియను తాజాగా సస్పెండ్ చేసింది. ఒక ఉద్యోగికి గ్రీన్ కార్డ్ (ఈబీ-2 లేదా ఈబీ-3 కేటగిరీ కింద శాశ్వత నివాసం) ఇప్పించడానికి కంపెనీలు మొదట కార్మిక శాఖ నుంచి ఈ సర్టిఫికెట్ పొందాలి. ఇప్పుడు మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి కంపెనీలు తమ విదేశీ ఉద్యోగుల కోసం కొత్తగా గ్రీన్ కార్డ్ ప్రక్రియను ప్రారంభించలేవు. ప్రస్తుతం పెండింగ్ దరఖాస్తుల ప్రాసెసింగ్ తాత్కాలికంగా ఆగిపోతుంది.

# హక్కు ఉంది.. కానీ చట్ట పరిధిలోనే

**ఢిల్లీ :** శనివారం కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఢిల్లీలో భారీ నిరసనకు పిలుపునిచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న SIR ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు సిద్ధమయ్యారు. సీజేపీతో పాటు లెఫ్ట్ పార్టీల విద్యార్థి సంఘాలు ఈ నిరసనల్లో పాల్గొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు భద్రతా చర్యల్ని కట్టుదిట్టం చేశారు. శనివారం జరిగిన సీజేపీ నిరసన నేపథ్యంలో రాజధానిలోని 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని ఆదేశించడంతో పాటు, ఢిల్లీకి వచ్చే పలు రైళ్లను రద్దు చేశారు. ఈ నిరసనకు ఢిల్లీ పోలీసులు కూడా అనుమతి నిరాకరించారు.

**ఆంక్షలపై కీలక విచారణ..**

ఇదిలా ఉంటే, ఢిల్లీ ఆంక్షలపై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు విషయాన్ని ప్రస్తావించి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోర్టును కోరారు. శాంతియుత నిరసన జరుగుతున్నప్పటికీ ఇలాంటి పరిస్థితి ఉందని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. సీజేపీ తరుపున వాదించిన న్యాయవాదులు 16 పేజీల పత్రాలను కోర్టుకు సమర్పించారు. ఇందులో ఢిల్లీ పోలీసుల సలహాలు, బీఎన్ఎస్ సెక్షన్ 163 విధించడం, రైళ్ల రద్దు, యాప్ ఆధారిత టాక్సీలపై ఆంక్షలకు సంబంధించిన మీడియా నివేదికలు వంటి ఉన్నాయి. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయమల్య బాగ్చీ స్పందిస్తూ.. నిరసనలు, సమావేశాలు జరిపే హక్కును సమర్థిస్తూనే, ఇది చట్టపరిధిలో ఉండాలని అన్నారు. సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కు ఉందంటూనే, దానిని చట్ట పరిధిలో చేసుకోవాలని చెప్పారు. నిరసనకారులైన సీజేపీ పోలీసుల నుంచి అనుమతి కోరగా, నిరాకరించినట్లు న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. ఆంక్షలు గురించి ప్రస్తావిస్తూ జస్టిస్ బాగ్చీ.. నిరసనలకు అనుమతి ఉంటే చట్టబద్ధంగా జరుగుతుందని, చట్టాన్ని పూర్తిగా పాటించకపోయినా నిరసన తెలిపే హక్కును పూర్తిగా తోసిపుచ్చలేమని, అయితే చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

**బ్యాలెన్స్ ఎలా..?**

ఇదే సమయంలో ఆంక్షలు విధించడం, ప్రజల హక్కులను పరిరక్షించడం మధ్య సమతుల్యం అవసరమని ధర్మాసనం పేర్కొంది. నిరసనను నిలిపివేస్తే ప్రజలు సంఘటితమయ్యే హక్కును కూడా అడ్డుకున్నట్లు అవుతుందని అది న్యాయమా? అని ప్రశ్నించింది. ఇదే సమయంలో రెండింటి మధ్య బ్యాలెన్స్ ఎలా చేయాలి? అందుకు అవసరమైన వివరాలు ఇవ్వాలని పిటిషనర్లను ప్రశ్నించింది. నిరసన ఎవరు నిర్వహిస్తున్నారు. ఎంత మంది పాల్గొనే అవకాశం ఉందనే వివరాలను కూడా కోర్టు కోరింది. ప్రజల ప్రాథమిక హక్కులను కోరుతున్న పౌరుల వాదనతో పాటు నిరసన నిర్వాహకుల అభిప్రాయాలను కూడా వినాల్సి ఉంటుందని ధర్మాసన పేర్కొంది. నిర్వాహకులు తమ ముందు లేకపోవడంతో పూర్తి వివరాలను తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు.



# చెరువులో మునిగి యువకుడి మృతి

**మెదక్ జిల్లా / రేగోడు ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** బర్రెలను మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన చౌదర్పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అలిగి నాగయ్య కుమారుడు అలిగి ప్రశాంత్ (26) ఈరోజు (శుక్రవారం) బర్రెలు మేపడానికి గ్రామ శివారులో గల చెరువు వద్దకు వెళ్లాడు. బర్రెలు మేపుతుండగా అందులో గల ఒక బర్రె చెరువులోకి వెళ్లింది. అట్టి బర్రెను బయటికి తీసుకురావడానికి ప్రశాంత్ ఆ చెరువులోకి దిగాడు. అయితే నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు ప్రశాంత్ అందులో మునిగి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి తండ్రి అలిగి నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై పోచయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చెప్తున్నామని తెలిపారు.

# హైడ్రా పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరును అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సంస్థ హెచ్చరించింది. అక్రమ నిర్మాణాలు, కూల్చివేతల పేరుతో కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు దండుకుంటున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు, తమకు అందిన ఫిర్యాదులపై హైడ్రా శుక్రవారం ఒక అధికారిక ప్రకటనలో తీవ్రంగా స్పందించింది. అక్రమ కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలపై హైడ్రా ఎక్కడా నేరుగా తనిఖీలు చేసి సొంతంగా చర్యలు చేపట్టదని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీ , సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్లు, కమిషనరేట్ల నుంచి అధికారిక విజ్ఞప్తి వచ్చినప్పుడు మాత్రమే ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే శిథిలావస్థ భవనాలను తొలగిస్తున్నట్లు వివరించింది. కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాల్లో హాస్టళ్లు నడపడం నిబంధనలకు విరుద్ధమని, విద్యార్థుల భద్రత దృష్ట్యా వాటిని డిసెంబర్ 31 లోగా సురక్షిత ప్రాంతాలకు మార్చాలని ఇప్పటికే గడువు ఇచ్చిన విషయాన్ని హైడ్రా గుర్తుచేసింది. ఈ క్రమంలో ఎవరైనా హైడ్రా పేరు చెప్పి భయపెట్టినా, డబ్బులు డిమాండ్ చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దని ప్రజలకు సూచించింది. అలాంటి వారి మాటలను నమ్మకుండా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో గానీ, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కార్యాలయంలో గానీ, హైడ్రాకు నేరుగా ఫిర్యాదు చేయాలని కోరింది. బాధితులు నిర్భయంగా సమాచారం ఇచ్చేందుకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064, హైడ్రా కంట్రోల్ రూం టోల్‌ఫ్రీ నంబర్ 1070 అందుబాటులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.




ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# 'సుప్రీం' సుమోటో విచారణ జరపాలి

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** దేశంలో సంచలనం సృష్టిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలోని జరుగుతున్న అక్రమాలపై బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో స్పందించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఇవాళ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' (ట్విట్టర్) వేదిగా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సంచలన ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగం కంటే, ప్రజల ఓటు హక్కు కంటే ఏ వ్యక్తీ లేదా సంస్థ పెద్దది కాదని ఆయన స్పష్టం చేశారు.

**రాజ్యాంగమే అత్యున్నమైనది..**

'భారత రాజ్యాంగం కంటే ఏదీ గొప్పది కాదు. ఏ భారతీయ పౌరుడిని కూడా వారి ఓటు హక్కును కోల్పోయేలా చేయడానికి వీలు లేదు. జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే!' అంటూ కేటీఆర్ తన పోస్టులో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్క వ్యక్తినీ కాపాడుకోవడానికి ఎందుకు ఇంత ఆరాటం? అని ప్రశ్నించిన ఆయన.. 140 కోట్ల మంది భారతీయుల హక్కుల కంటే ఏ ఒక్క వ్యక్తి గొప్పవారు కరారంటూ నిలదీశారు. దేశం ఎంతోమంది వ్యక్తులను చూసింది, ఎంతో మంది వచ్చారు, వెళ్లారు.. కానీ ఈ దేశం ఎప్పుడూ బలంగా, అందంగా నిలబడిందని పేర్కొన్నారు. దేశ ఆత్మను దెబ్బతీసేలా ప్రత్యామ్నాయ వ్యవస్థలను సృష్టించడానికి ప్రయత్నిస్తున్న ఎవరికైనా సమ-యం ముగిసింది' అని హెచ్చరించారు.

**సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి..**

ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న తీవ్రమైన అక్రమాలపై సుప్రీంకోర్టు వెంటనే సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జి ఆధ్వర్యంలో ఈ పూర్తి ప్రక్రియపై ఓ స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును కాలరాసే కుట్రలపై సమగ్ర విచారణ జరగాలని అని కేటీఆర్ అన్నారు.

# జీవో 59 బాధితులకు బిగ్ రిలీఫ్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో సెక్షన్ 22ఏ కింద నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తామని శాసనసభలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటుతో కలుపుకుంటే ఆరు ఉత్తర్వులను ఇచ్చామన్నారు. జీవో 59 కింద 500 చ.గ, అంత కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు గతంలో జారీ చేసిన జీవో నెంబర్లు 14, 22, 29, 41 అనుగుణంగా మెమో నం.48030ను జారీ చేశామన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా అక్రమాలు చోటు చేసుకున్నా, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు చెప్పారు. జీవో 59 పరిధిలోని ఆస్తుల విషయంలో అసలు భూమి రికార్డులు, లబ్దిదారుల అర్హత, క్రమబద్ధీకరించాల్సిన విస్తీర్ణం తదితర అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి చిన్న పొ-రపాటుకు కూడా తావు లేకుండా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు.

**తప్పులు పునరావృతం కాకుండా చర్యలు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో 59 జీవోను అనుసరించి కొన్ని అక్రమాలు జరిగాయని, తమ దృష్టికి రావడంతో జీవో అమలును నిలిపివేశామన్నారు. అలాంటి తప్పులు పునరావృతం కాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించబడిన కన్వేయన్స్ డీడ్స్‌ల జారీ అయిన కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలన్నారు. శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. గతంలో జీవో 59 కింద క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అనేక కారణాలతో వాటిని సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచారని, దీంతో చిన్న చిన్న ఇళ్ల స్థలాలు, ఆస్తులకు సంబంధించిన సమస్యలతో సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. న్యాయస్థానాల పరిధిలో ఉన్న దరఖాస్తులు, వివాదాస్పద అంశాల విషయంలో సంబంధిత కోర్టులు ఇచ్చే ఆదేశాలకు లోబడి మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

**సమస్యలకు వరుస పరిష్కారాలు..**

గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సెక్షన్ 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. ఆ తర్వాత జీవో 118, 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలను జారీ చేశామన్నారు. 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇండ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వడం, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తి కాని పట్టాభూముల సమస్యకు పరిష్కారం, తాజాగా 59జీవో అమలు దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశామన్నారు. సమావేశంలో రెవెన్యూ సెక్రటరీ డీఎస్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ చౌడాపూర్ పాఠశాలలో

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**వికారాబాద్ జిల్లా/ చౌడాపూర్ మండలం, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పుర-స్కరించుకొని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ చౌడాపూర్ పాఠశాలలో నేడు బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు పాఠశాల ఆవరణలో పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమానికి చౌడాపూర్ గ్రామ సర్పంచ్ గౌరవ శ్రీ పరిగి నవీన్ కుమార్ గారు, మండల విద్యాశాఖాధికారి గౌరవ శ్రీ రాంచందర్ గారు, ఏపీసీ చైర్మన్ శ్రీమతి అన్నపూర్ణ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. రామకృష్ణ గారు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ రకాల పూలతో కనువిందు చేసిన బతుకమ్మలు ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు రంగురంగుల తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో వివిధ ఆకృతుల్లో అందమైన బతుకమ్మలను ఎంతో శ్రద్ధతో, కళాత్మకంగా తయారు చేశారు. ఒక్కో బతుకమ్మను వివిధ రంగుల పూలతో వరుసలుగా పేర్చి, ఆకర్షణీయంగా అలంకరించి పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. విద్యార్థులు తయారు చేసిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకొని పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి.

**బతుకమ్మ పాటలతో ఆటపాటల సందడి...**

విద్యార్థినులు సంప్రదాయ బతుకమ్మ పాటలను మధురంగా ఆలపిస్తూ, బతుకమ్మల చుట్టూ వలయాకారంగా చేరి చప్పట్లతో లయబద్ధంగా అడుగులు వేస్తూ సంప్రదాయ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ జానపద గేయాల మాధుర్యం, విద్యార్థుల కేరింతలు, సంప్రదాయ నృత్యాలు పాఠశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో పండుగ ఉత్సాహం వెల్లివిరిసింది. బతుకమ్మ పాటల ద్వారా తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల ప్రాముఖ్యతను విద్యార్థులు ఆచరణాత్మకంగా తెలుసుకున్నారు.

**సంస్కృతి, ప్రకృతి పరిరక్షణకు బతుకమ్మ ఒక ప్రతీక...**

బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెప్పే గొప్ప సాంస్కృతిక వేడుక. పూలతో బతుకమ్మలను తయారు చేయడం, వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతిపట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, ఐక్యతాభావం, సృజనాత్మకత పెంపొందుతాయి. మన పూర్వీకుల నుంచి వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పా-ఠశాల కార్యక్రమాలు కీలక పాత్ర పోషి స్తాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పా-ఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, పండుగల విశిష్టతను కూడా తెలుసుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. రామకృష్ణ గారి మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

బతుకమ్మ అంటే పూల పరిమళం మాత్రమే కాదు... తెలంగాణ ఆత్మగౌరవం, ఆడపడుచుల ఆత్మీయత, ప్రకృతి ప్రేమ, మన సంస్కృతికి నిలువెత్తు ప్రతిరూపం!

**మన బతుకమ్మ - మన సంస్కృతి - మన తెలంగాణ!**

**జై తెలంగాణ! జై బతుకమ్మ!**

**వేదిక: పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ చౌడాపూర్, చౌడాపూర్ మండలం, వికారాబాద్ జిల్లా.**

# ఎల్‌నినో గండం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో దృష్టి సారించారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులపై చర్చించేందుకు ఈనెల 12న మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడం, దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో ప్రధానంగా వర్షపాతం తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి అండగా నిలిచేందుకు చేపట్టాల్సిన తక్షణ సహాయక చర్యలపై సీఎం సమీక్షించనున్నారు.

**కీలక అంశాలపై సమీక్ష..**

సమావేశంలో ప్రాథమికంగా వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులలో నీటి లభ్యత, తాగునీటి సరఫరా, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగిన విద్యుత్ డిమాండ్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనూ కరువు పరిస్థితులపై లోతుగా చర్చించిన సంగతి తెలిసిందే.

**రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ..**

రాష్ట్రంలోని కరువు మండలాలను అధికారికంగా ప్రకటించడంతో పాటు, బాధిత రైతులకు తగినంత ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు రూ. 20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ నెల 12న జరగబోయే సమావేశంలో.. ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన ప్రణాళికలు, వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఉపశమన చర్యలు, త్వరలో నిర్వహించబోయే అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల నుంచి స్వీకరించే సలహాలు, సూచనలపై సమగ్ర కార్యాచరణను ఖరారు చేసే అవకాశముంది.



# జమాత్ ఆదేశిస్తే పోటీ చేస్తా..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

ఏఐఎంఐఎంశాసనసభా పక్ష నేత, చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై స్పందిస్తూ అత్యంత కీలక వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. ఇటీవలే తాను రాజకీయాల నుంచి వైదొలుగుతానని చేసిన ప్రకటనలపై భిన్నమైన చర్చలు సాగుతున్న నేపథ్యంలో ఆయన తాజా అంశాలపై స్పష్టతనిచ్చారు. తన కుటుంబాన్ని అనవసరంగా రాజకీయాల్లోకి లాగొద్దని, రాజకీయ ప్రత్యర్థులను ఆయన గట్టిగా హెచ్చరించారు. తన వ్యక్తిగత నిర్ణయం కంటే పార్టీ, ప్రజల అభీష్టమే తనకు సర్వోన్నతమని పేర్కొంటూ.. జమాత్ ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట నుంచే కచ్చితంగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. తాను ఎల్లప్పుడూ నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేశానని, అందుకే నియోజకవర్గ ప్రజలు వరుస ఎన్నికల్లో తనను తిరుగులేని మెజారిటీతో గెలిపిస్తూ వస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా తన సేవా కార్యక్రమాలు, కుటుంబ అంశాలపై అక్బరుద్దీన్ ఒవైసీ భావోద్వేగంగా స్పందించారు. ఇటీవల తన కుమార్తె వివాహం నిశ్చయమైన వేళ ఒక తండ్రిగా ఎంతో ఆనందించినప్పటికీ.. సమాజంలోని అనాథ పిల్లల భవిష్యత్తును విస్మరించలేదని తెలిపారు. తన కుమార్తె పెళ్లికి ముందే సాలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా వందలాది మంది అనాథ పిల్లల పేరున బ్యాంకు ఖాతాల్లో ఏకంగా రూ.2 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వారి ఉన్నత చదువులకు శాశ్వత భరోసా కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. తాము ప్రజల ఆస్తులను కొల్లగొట్టే రకం కాదని, నిరుపేదల కన్నీళ్లు తుడిచేందుకు సొంత నిధులను సైతం వెచ్చిస్తూ నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని ఆయన తేల్చి చెప్పారు. అక్బరుద్దీన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# సరిహద్దులు మార్చడం కాదు

**సిద్ధిపేట,ఫ్లాష్ ఇండియా :** సిద్దిపేట జిల్లాగా ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 10కే రన్ ను జెండా ఊపి ప్రారంభించాను. ఉదయాన్నే ఆహ్లాదకరమైన వాతావరణంలో వేలాది మంది యువతీ యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ఈ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...సిద్దిపేట జిల్లా అనేది ఒక దశాబ్దాల కల. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్దిపేట జిల్లా చేస్తామని 30 ఏళ్లు, 40 ఏళ్లు గోడల మీద రాతలు, ఎన్నికల నినాదాలు, కరపత్రాలు చూశాం. కానీ ఆ కలను నిజం చేసుకున్న రోజు 2016 అక్టోబర్ 11. 2016 అక్టోబర్ 11కు పదేళ్లు నిండుతున్నాయి.. అంటే మన సిద్దిపేట జిల్లాకు 10 ఏళ్లు నిండుతున్నాయి. ఈ పదేళ్లు నిండుతున్న పండుగలో మీరందరూ ఈ 10కే రన్‌లో పాల్గొనడానికి రావడం చాలా సంతోషం. ఇంత పొద్దున్నే ఎంతో ఆహ్లాదకరంగా, ఉత్సాహభరితంగా ఈ 10కే రన్‌లో మీరందరూ పాల్గొంటున్నారు. ఈ రన్ ఎంత వేగంగా జరుగుతుందో.. మన సిద్దిపేట జిల్లా కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి-స్తున్నాను. ఉదయాన్నే సూర్యుడు చీకటిని చీల్చుకుని ఎలా వస్తాడో.. ఈ దశాబ్దాల కాలం పాటు కలగా ఉన్న సిద్దిపేట జిల్లా కూడా ఆ సూర్యుడు చీకటిని చీల్చుకుని వచ్చినట్టుగా ఆవిర్భవించింది. ఈ జిల్లా అభివృద్ధిలో అద్భుతంగా ప్రయాణించింది. మీ అందరికీ తెలుసు.. ఇన్ని స్పోర్ట్స్ క్లబ్స్ వచ్చాయంటే, ఇంత గొప్ప క్రీడా మైదానాలు ఇక్కడ ఏర్పడ్డాయంటే, ఇన్ని జిల్లా కార్యాలయాలు ఇక్కడ వచ్చాయంటే, సిద్దిపేట ఇంత వేగంగా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం జిల్లా ఏర్పడడం వల్లే సాధ్యమైంది. ఇక్కడ మా పీఈటీ టీచర్లు కనబడుతున్నారు, మా స్పోర్ట్స్ క్లబ్స్ వాళ్లు కనబడుతున్నారు. ఆ రోజుల్లో ఉపాధ్యాయుల బదిలీలు ఉంటే పొద్దున్నే 5 గంటలకు బస్సెక్కి సంగారెడ్డి పోయి ఎన్ని రకాల బాధలు పడ్డారో నాకంటే ఎక్కువ అనుభవించిన వాళ్లకే బాగా తెలుసు. మొన్న ఒక కానిస్టేబుల్ నాతో చెప్తున్నాడు.. నాడు కానిస్టేబుల్ పరీక్ష రాయడానికి సంగారెడ్డిలో పొద్దున్నే 8 గంటలకు రన్నింగ్ టెస్ట్, హై జంప్, లాంగ్ జంప్ టెస్ట్ ఉంటే.. రాత్రి పోయి బస్టాండ్‌లో పడుకుని, దోమలు కుడుతుంటే ఎంతో ఇబ్బంది పడి ఉదయం పోయి రన్నింగ్‌లో పాల్గొన్నామని చెప్పారు. ఇవాళ జిల్లా ఏర్పడ్డ తర్వాత అది ఎంసెట్ పరీక్ష అయినా, ఇంకే రకమైన పరీక్షలైనా మన సిద్దిపేటలోనే మనం చేసుకోగలుగుతున్నాం. ముఖ్యంగా మంచిర్యాల జిల్లా, సిద్దిపేట జిల్లా, మెదక్ జిల్లా ఇలా ప్రజలకు ఎన్నో కోరికలు ఉండేవి. ఆ 33 జిల్లాల కలను నిజం చేసి, 33 అభివృద్ధి కేంద్రాలను తీర్చిదిద్దిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుంది. మిత్రులారా.. ఇవాళ ఒకటే విషయం.. జిల్లా ఏర్పడకముందు సిద్దిపేట ఎట్లా ఉండేది? జిల్లా ఏర్పడ్డ తర్వాత సిద్దిపేట ఎట్లా మారింది? రేపటి సిద్దిపేట ఎలా ఉండాలో కల కనాలి.. ఆ కలను నిజం చేసుకోవడం కోసం మనమందరం కలిసి కృషి చేయాలి. ఏదైనా ఆకాంక్ష లేకపోతే దానికి ఒక రూపం ఉండదు. ఈ జిల్లా కావాలనే ఆకాంక్ష 1983లోనే మొదలైంది. 1983లో అప్పట్లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు సిద్దిపేటకు వచ్చినారు. ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా సిద్దిపేటకు వస్తే.. మన అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర కేసీఆర్ గారు మాకు సిద్దిపేట జిల్లా ఏర్పాటు చేయాలని చెప్పి దరఖాస్తును ఎన్టీ రామారావు గారికి ఇచ్చినారు. ఏ చేత్తోనైతే ఎన్టీఆర్ గారికి దరఖాస్తు ఇచ్చారో.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అదే చేత్తో సంతకం పెట్టి కేసీఆర్ గారు సిద్దిపేట జిల్లాను ఏర్పాటు చేసినారు. 1983 నుంచి 2016 అంటే 30 ఏళ్ల తర్వాత తానే ముఖ్యమంత్రిగా ఈ జిల్లాను ఏర్పాటు చేశారు. మరి రేపటి సిద్దిపేట ఎలా ఉండాలి? మనం జిల్లా కావాలనుకున్నాం.. మీరు ఈ 10కే రన్‌లో ఎంత ఉత్సాహంగా పరిగెడుతున్నారో, సిద్దిపేట జిల్లా కూడా ఈ పదేళ్లలో అంత గొప్పగా, వేగంగా అభివృద్ధి చెందింది.. జిల్లా రూపురేఖలే మార్చుకోగలిగాం. ఈ పట్టణాన్ని, ఈ జిల్లాను రిజర్వాయర్లకు, ఆలయాలకు నిలయంగా మార్చుకున్నాం. ఒకప్పుడు మనకు మూడు నినాదాలు ఉండేవి.. సిద్దిపేట జిల్లా కావాలి, సిద్దిపేటకు రైలు రావాలి, సిద్దిపేటకు గోదావరి జలాలు రావాలి. ఈ మూడు కూడా ఇవాళ కళ్లముందు నిజమైనాయి కదా! కళ్లముందు రంగనాయక సాగర్‌లో గోదావరి జలాలు కనబడుతున్నాయి. ఇటు నర్సాపూర్ వైపు చూస్తే పొద్దున్నే చుక్ చుక్ రైలు కనబడుతుంది. ఇటు సిద్దిపేట జిల్లా ఏర్పడి కలెక్టర్ గారు, సీపీ గారు, జిల్లా కార్యాలయాలతో అద్భుతమైన సిద్దిపేటను మనం ఆవిష్కరించుకోగలిగాం. మరి రేపటి సిద్దిపేట ఎలా ఉండాలి? సిద్దిపేట ఇప్పటికే విద్యాలయాలకు నిలయంగా మారింది. మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, ఫార్మసీ కాలేజ్, పారామెడికల్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్, బీ-ఫార్మసీ కాలేజ్, ఉమె-న్స్ డిగ్రీ కాలేజ్, పీజీ కాలేజ్, మేనేజ్‌మెంట్ కాలేజ్.. ఇట్లా ఎన్నెన్నో కాలేజీలు తెచ్చుకున్నాం. రేపటి సిద్దిపేటలో ఒక యూనివర్సిటీ రావాలి.. ఇదొక్కటే ఇక మనకు తక్కువ ఉన్నది. ఆ యూనివర్సిటీని కూడా తప్పకుండా సాధించుకుందాం.. ఆ దిశగా మనం అడుగులు వేద్దాం, ఆ దిశగా ప్రయాణిద్దాం, ఆ దిశగా మన పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తును ఆవిష్కరించుకుందాం. ఇంకా ఎక్కువ సమ-యం తీసుకోకుండా.. మీరందరూ ఎప్పుడెప్పుడా అని ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఈ 10కే రన్‌ను ప్రారంభించుకుందాం.

# జంతర్ మంతర్ వద్ద నిరసనకు బ్రేక్

**న్యూఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పలు విద్యార్థి సంఘాలు శనివారం జంతర్మంతర్ వద్ద తలపెట్టిన భారీ నిరసన ప్రదర్శనకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. కనీసం పది రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా, అక్టోబర్ 7న మాత్రమే అనుమతి కోరారని పోలీసులు వెల్లడించారు. గతంలో నిర్వహించిన ఆందోళనల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం న్యూఢిల్లీ జిల్లా పరిధిలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**20 వేల మందికి పైగా భద్రతా సిబ్బంది**

నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. 20 వేల మందికి పైగా పోలీసులు, పారామిల టరీ సిబ్బందిని మోహరించారు. ఛత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్ నుంచి సుమారు 7 వేల మంది సీఆర్పీఎఫ్ సిబ్బందిని రాజధానికి తరలించారు. అవాంఛనీయ ఘటనలు జరిగితే గుంపులను చెదరగొట్టేందుకు లను సిద్ధంగా ఉంచారు. ప్రత్యేక పరికరాలతో కూడిన బలగా

మెట్రో, రహదారులపై ఆంక్షలు

**నిరసనకారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండటంతో 57**

మెట్రో స్టేషన్ల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను తాత్కాలికంగా మూసివే యాలని, రైళ్ల రాకపోకలను తగ్గించా లని ఢిల్లీ పోలీసులు మెట్రో అధికారు లకు సూచించారు. ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. నిరసన ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించే చర్యలు చేపట్టారు.

**భద్రతను సమీక్షిస్తున్న అమిత్ షా**

ఢిల్లీలో భద్రతా పరిస్థితిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమీక్షిస్తున్నట్లు సమాచారం. నిరసన నేపథ్యంలో తన పర్యటనలను రద్దు చేసుకుని ఉన్నతా ధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీసులు హెచ్చరించారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

శనివారం నిరసనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సృష్టి పాండే సూచించారు. విధులకు వెళ్లేవారు ప్రత్యామ్నా య మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. నిరసన ప్రాంతాలకు దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

## సంపాదకీయం

# ఓపీ'ఎస్' అంటే ఆర్థిక అత్యయిక పరిస్థితే!




పెండింగ్ బకాయిలను చెల్లించాలని, వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా, తెలంగాణలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరుతున్నారు. సమాజంలో మిగిలిన శ్రామికుల్లాగే ప్రభుత్వోద్యోగులకు కూడా హక్కులున్నాయి. కాబట్టి శాంతియుతంగా, పరిపాలనకు ఆటంకం లేకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా వారు తమ డిమాండ్ల కోసం ఆందోళనలు చేపట్టవచ్చు. కానీ ప్రస్తుత నేపథ్యం అసాధారణమైనది. నేను వాస్తవాల ఆధారంగా చెబుతున్నాను. పరిష్కారాలతో వినమ్రంగా అర్థిస్తున్నాను. తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు, ప్రభుత్వోద్యోగులు, ప్రజలు వీటిని నిశితంగా పరిశీలించి విజ్ఞతతో నిర్ణయాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.పరిపాలన ఉన్నది– ప్రభుత్వంలోని అధికారులు, ఉద్యోగులు, నేతల కోసం కాదు. పన్నులు కట్టే సామాన్య ప్రజల కోసం. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేదలు తినే లేదా ఉపయోగించే ప్రతి వస్తువు మీదా కట్టే పన్నులు సైతం ఖజానాకు వెళ్తున్నాయి. ఈ డబ్బుతో పాటు ఆ ప్రజల పిల్లల భవిష్యత్తును తాకట్టుపెట్టి నేటి అవసరాల కోసం ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. రేపటి రోజున వారి పిల్లలే ఈ అప్పులను పన్నుల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. రెండోది– ప్రభుత్వోద్యోగులు జీతభత్యాలు కోరటంలో తప్పులేదు. మరి అంతే గట్టిగా ప్రజలకు సేవలూ అందించాలిగా? ఈ దేశంలో ఏ రంగంలో చూసినా కొరతలే. హైదరాబాద్‌నే తీసుకుంటే... మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, వర్షం వస్తే వరదనీరు ముంచెత్తకుండా ఏర్పాట్లు, ట్రాఫిక్, చట్టబద్ధపాలన దగ్గర్నుంచి స్కూళ్లలో మన పిల్లలకు అందించే విద్య వరకు ఖర్చు కనిపిస్తోంది గానీ, ఫలితాలనివ్వటం లేదు. ఆ ఫలితాలను ఇవ్వాల్సింది ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగులే కదా! ఇదేదో ముఖ్యమంత్రి, ఉద్యోగుల మధ్య సమస్య అనుకుంటున్నారు గానీ.. సమాజం సమస్య అని గుర్తించటం లేదు. అందుకే పాఠశాల విద్య ఇంత దిగజారినా, విద్యాప్రమాణాలు అధ్వానంగా ఉన్నా సరైన చర్చ చేయటం లేదు. సామాన్య ప్రజలు, పన్నులు కట్టే మిగిలినవారు ఏం పాపం చేశారు? వాళ్ల పిల్లలకు ఎందుకు చదువు అందటం లేదు? ప్రభుత్వంలో ఉన్నవారు, సంపన్నులు తమ పిల్లలకు ఇంట్లో ట్యూషన్లు పెట్టిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు చదువుకున్నారు కాబట్టి స్వయంగా బోధిస్తున్నారు. కానీ కొద్దిమంది తంటాలు పడితే సరిపోతుందా? సామాన్య ప్రజల పిల్లలకు విద్య అక్కర్లేదా? మరి ఆ బాధ్యతను ప్రభుత్వం ఎందుకు నెరవేర్చటం లేదు? ప్రజలు గొంతెత్తటం లేదు కాబట్టా? ఎన్నికల్లో డబ్బులిస్తేనో, తాయిలాలిస్తేనో సరిపోతుంది కాబట్టా? కులం, మతం రెచ్చగొడితే సరిపోతుంది కాబట్టా?.. ప్రజల హక్కుల్ని కాపాడే బాధ్యతను పట్టించుకోకుండా, ఉద్యోగులు తమ హక్కుల్ని మాత్రం కాపాడాలి అంటే-- ప్రజాస్వామ్యం ఎంతోకాలం నిలవదు.జేపీకి ప్రభుత్వోద్యోగులంటే కోపం అని చాలామంది అనుకుంటారు. నేనూ ప్రభుత్వంలో పనిచేశాను. నిజాన్ని నిజాయితీగా, నిష్పాక్షికంగా చెప్పటం అంటే అది ఒకరికి వ్యతిరేకం కాదు. ఈ దేశం పట్ల ప్రేమ. రాబోయే తరం భవిష్యత్తు పట్ల బోలెడంత ఆసక్తి, ఆందోళన. రిటైరైన ప్రభుత్వోద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ వేలాది కోట్లు ప్రభుత్వం ఇవ్వలేకపోవడాన్ని ఇప్పటికే మనం చూస్తున్నాం. అలవిమాలిన కోర్కెలు మనం కోరితే ఇక పరిస్థితి ఏమిటి? రేపొద్దున ఏం జరిగినా, దేశం అల్లకల్లోలమైనా 'మా జీతభత్యాలకు, పెన్షన్లకు ఏం ఢోకా ఉండదని ప్రభుత్వోద్యోగులు అనుకుంటుండవచ్చు. అలాంటిదేమీ ఉండదు. ఇప్పటికే చెల్లించలేకపోతున్నారు. పరిస్థితి మరీ చేయి దాటిపోతే, ఆర్థిక వ్యవస్థ నడుము విరిగిపోతే, కూలబడిపోతే ఎవరికీ ఏ జీతాలూ రావు. మీకు తెలుసో లేదో రాజ్యాంగంలోనే ఆ ఏర్పాటు ఉంది. ఆర్థిక అత్యవసర పరిస్థితిని (ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ) ప్రకటించేదాకా వస్తే, ఎవరూ ఏమీ చేయలేరు. ఆ పరిస్థితి తీసుకురావద్దు.మరో అంశం-- దేశం మొత్తంలో ప్రభుత్వోద్యోగులకు అత్యధిక జీతభత్యాలున్నది తెలంగాణ రాష్ట్రంలో. మామూలుగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఎక్కువ జీతాలుంటాయి. జాతీయస్థాయిలో విధులు పరిమితం, తక్కువ సంఖ్యలో ఉద్యోగులుంటారు కాబట్టి. పనులు జరిగేది రాష్ట్రాల్లో కాబట్టి, నూటికి 90 మంది రాష్ట్ర ప్రభుత్వ కొలువుల్లో ఉంటారు. కానీ కేంద్ర ప్రభుత్వంలో కంటే తెలంగాణలో ఉద్యోగుల జీతభత్యాలు 25--30శాతం ఎక్కువ. తెలంగాణ నమూనాను అనుకరించింది కాబట్టి.. ఆ తర్వాత ఏపీలో. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు దేశంలోనే అత్యంత మిగులు ఉన్న రాష్ట్రం తెలంగాణ. ఈ విషయాన్ని పద్నాలుగవ ఆర్థిక సంఘం వివరాలతో సహా ప్రకటించింది. ఇవాళ తెలంగాణలో హైదరాబాద్‌లాంటి తరగని గని ఉన్నా కూడా, ఇంతమంది ఇంత కష్టపడుతున్నా, పన్నులు కడుతున్నా కూడా నెలనెలా ఖర్చుల కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. కాబట్టి మనం ఉద్యోగుల అవసరాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తీర్చాలి. కానీ గొంతెమ్మ కోర్కెలు కోరితే.. రేపొద్దున డబ్బులు కట్టాల్సింది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాదు, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కాదు, వారి పిల్లలు కాదు... ఈ రాష్ట్రంలోని బిడ్డలు, వచ్చేతరం యువతే.దేశం మొత్తంలో పనిచేసే వారిలో కేవలం 3శాతం ఉన్న ప్రభుత్వోద్యోగులకు మాత్రమే వర్తించే పాత పెన్షన్ విధానం ఎంత ప్రమాదకరమో అవగాహన పెంచేందుకు గతంలోనే లోక్‌సత్తా ప్రయత్నం చేసింది. ఓపీఎస్ గురించి కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం కావాలి. ప్రపంచంలో ఎన్నదగిన అన్ని దేశాల్లో.. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ-- ఎక్కడైనా ప్రభుత్వం ఎక్కువ, ప్రైవేటు తక్కువ అనుకోవటం ఉండదు. ఉద్యోగం చేసేటప్పుడే అందరూ జీతం నుంచి కొంత డబ్బు వెనకేస్తారు. ప్రభుత్వం లేదా ప్రైవేటు యాజమాన్యం అంతే మొత్తం డబ్బు జమ చేస్తుంది. ఉదాహరణకు, అమెరికాలో ఉద్యోగి నెల జీతం నుంచి 6.2శాతం వెనకేస్తాడు. అంతే డబ్బును యాజమాన్యం లేదా ప్రభుత్వం ఆ ఖాతాలో వేస్తుంది. ప్రైవేటులో అయితే ఆ సంస్థ యజమాని తమ వాటాగా అందులో జమ చేస్తారు. ఈ డబ్బు మొత్తాన్నీ వేరే ఖాతాలో పెడతారు. ఇలా ఉద్యోగి సర్వీసులో ఉన్నంతకాలం ఏ నెలకానెల జమ చేస్తుంటారు. ఆ డబ్బు నుంచే వారికి పెన్షన్ చెల్లిస్తారు. దీనివల్ల వచ్చే తరం మీద ఒత్తిడి ఉండదు.ఏపీలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లపై సమగ్ర అధ్యయనం చేశారు. అప్పట్లో, అంటే 3--4 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ.1 లక్షా 42 వేలు. కానీ ప్రభుత్వోద్యోగుల సగటు ఓపీఎస్ పెన్షన్ ఏడాదికి రూ.5 లక్షల 34 వేలు. ఇప్పుడు తలసరి ఆదాయం పెరిగినా, ఆ నిష్పత్తిలో తేడా ఉండదు. ఇందులోని అసవంతుల్యతను, అన్యాయాన్ని అర్థం చేసుకోవటానికి పెద్ద తెలివితేటలు అక్కర్లేదు. తలసరి ఆదాయానికి నాలుగు రెట్లు సగటు పెన్షన్, అదీ పనిచేసేవారిలో 3శాతం మాత్రమే ఉన్న ప్రభుత్వోద్యోగులకు మాత్రమే. అమెరికా ప్రభుత్వం పెట్టే ఖర్చులో 14--15శాతం పెన్షన్లకు పోతుంది. కానీ ప్రభుత్వ, ప్రైవేటు, తయారీ, సాఫ్ట్‌వేర్ తేడా లేకుండా సమాజంలో పనిచేసే దాదాపు 94శాతం మందికి అందుతుంది. మన దేశంలో 3శాతం ఉన్న ప్రభుత్వోద్యోగులకోసం, అది కూడా ఖజానాలో డబ్బు పెట్టకుండా, ఏటా ప్రభుత్వ ఖర్చులో 18శాతం నేరుగా పెన్షన్ కోసం వ్యయం చేస్తున్నాం.ఒక రాష్ట్రం అప్పుల భారం సొంత ఆదాయంలో 20శాతం దాటకూడదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో 50శాతం దాటిపోయింది. ఓపీఎస్ కొనసాగిస్తే ఇది క్రమంగా 200శాతానికి వెళ్తుంది. భవిష్యత్తును కాపాడే ఉద్దేశంతోనే వాజపేయి ప్రభుత్వం చివరి దశలో అందరినీ ఒప్పించి 2004 నుంచి కొత్త పెన్షన్ విధానం ఎన్‌పీఎస్ తీసుకొచ్చింది. తెలంగాణలో ఓపీఎస్ గణాంకాలపై సమగ్ర అధ్యయనం జరగలేదు. తెలంగాణ ప్రభుత్వానికి బహిరంగంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పాత పెన్షన్ పద్ధతిని మళ్లీ తెచ్చినట్లయితే ఏం జరుగుతుందో-- గతంలో ఏపీ చేసినట్లుగా నిపుణుల కమిటీ లేదా ప్రామాణిక సంస్థలతో అధ్యయనం చేయించండి. ఆ శ్వేతపత్రాన్ని బయటపెట్టండి.నేను చెప్పినవన్నీ వాస్తవాలు. ఒక్కటైనా అబద్ధమేమో పరిశీలించండి. ప్రభుత్వోద్యోగులకు కొన్ని న్యాయమైన ప్రశ్నలున్నాయి. ఉదాహరణకు, ఎన్‌పీఎస్/సీపీఎస్‌లో మేం పెట్టిన డబ్బు తదనంతరం ఏమవుతుంది? అని. ఆ డబ్బు ఎక్కడికీ పోదు, ఉద్యోగి చనిపోతే కుటుంబ సభ్యులకు వెళ్తుంది. ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని ఫండ్‌లో, స్టాక్ మార్కెట్‌లో డబ్బు తిరిగి రాకపోతే?... ఈ భయాలకు సమాధానంగానే ప్రభుత్వం ఇంకో పద్ధతిని తీసుకొచ్చింది. అది యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్). దీనివల్ల ఏ పరిస్థితుల్లోనూ ఉద్యోగికి చివరి సంవత్సరంలో సగటు జీతంలో 50శాతానికి తగ్గకుండా పెన్షన్ లభించేలా ప్రభుత్వం హామీ ఉంటుంది. తెలంగాణలోనూ ఆ పనిచేయండి. యూపీఎస్ అమలు చేయండి.

# సీఎం నుంచి పీఎం దాకా..

## మోడీ పాతికేళ్ల పాలనా ప్రస్థానం ఎలా సాగింది..?

ప్రజాస్వామ్య భారత్ చరిత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సరికొత్త రికార్డును లిఖించారు. ప్రభుత్వ అధినేతగా ఆయన పాతికేళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న ఒకే ఒక్కడిగా రికార్డు సృష్టించారు. గుజరాత్ నుంచి ఢిల్లీ వరకు కొనసాగిన మోడీ శకం.. దేశానికి సరికొత్త రాజకీయాల్ని.. వినూత్న సంస్కరణల్ని ఏక కాలంలో పరిచయం చేసింది. సీఎంగా గుజరాత్ మోడల్‌కు రూపకల్పన చేసిన మోడీ.. పీఎంగా వియ్ విల్ డూ ఇట్ అంటున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం పెట్టుకున్న మోడీ.. ఆ దిశగా సేవ చేయడమే తన తక్షణ కర్తవ్యమని చెబుతున్నారు. సీఎంగా, పీఎంగా 25 ఏళ్ల నుంచి వరుసగా అధికారంలో కొనసాగుతున్నారు మోడీ. ఒక వ్యక్తి రజతోత్సవ కాలం పాటు ప్రజల మన్ననలు పొందడం ఏమాత్రం చిన్న విషయం కాదు. రాష్ట్ర స్థాయి.. జాతీయ స్థాయి ఎక్కడ ఉన్నా.. ప్రజల విశ్వాసం చూరగొనడంలో మోడీ విజయం సాధించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైంది. ఈ పాతికేళ్ల ప్రయాణం ఆయనను గుజరాత్ నుండి ఢిల్లీకి చేర్చింది. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆ రాష్ట్రం అదే ఏడాది సంభవించిన వినాశకరమైన కచ్ భూకంపం ప్రభావం నుండి కోలుకుంటోంది. పునర్నిర్మాణం, నీటి నిర్వహణ, సాగునీటి పారుదల, మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. చెక్ డ్యామ్‌లు , నర్మదా కాలువ వ్యవస్థ విస్తరణ రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చాయి. 2002 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత మోడీ 13 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కాలంలో ఆయన హయాం గుజరాత్ మోడల్ తో గుర్తింపు పొందింది. ఈ విధానం మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, నీటిపారుదల, వేగవంతమైన నిర్ణయ ప్రక్రియలకు ప్రాధాన్యతనిచ్చింది.భారత రాజకీయాల్లో నరేంద్ర మోడీది ప్రత్యేకమైన ప్రయాణం. పార్టీ వ్యవస్థలో సంస్థాగత కార్యకర్తగా మొదలైన ఆయన ప్రస్థానం.. గుజరాత్ ముఖ్యమంత్రి పీఠం మీదుగా దేశ ప్రధానమంత్రి పదవి వరకు సాగింది. ముఖ్యమంత్రిగా దాదాపు 13 ఏళ్లు, ఆ తర్వాత ప్రధానమంత్రిగా వరుసగా మూడు పర్యాయాలు కొనసాగడం మోడీ రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన అంశం. ఎన్నికల ప్రచార వ్యూహం, బలమైన వ్యక్తిగత నాయకత్వం, సంక్షేమం, అభివృద్ధిని కలిపిన రాజకీయ నినాదాలు ఆయనను జాతీయ రాజకీయాల్లో ప్రధాన శక్తిగా నిలిపాయి.నరేంద్ర దామోదర్‌దాస్ మోడీ 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో జన్మించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన చిన్న వయసులోనే ప్రజా, సామాజిక కార్యక్రమాల వైపు ఆకర్షితులయ్యారు. అనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌తో అనుబంధం, బీజేపీలో సంస్థాగత బాధ్యతలు ఆయన రాజకీయ ఎదుగుదలకు పునాది వేశాయి. పార్టీ కార్యకర్తగా, నిర్వాహకుడిగా పనిచేసిన అనుభవమే తర్వాత పరిపాలనా రాజకీయాల్లో ఆయనకు ఉపయోగపడింది. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పారిశ్రామిక పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, విద్యుత్, వ్యవసాయం, పరిపాలనా సంస్కరణలను మోడీ తన పాలనకు ప్రధాన అంశాలుగా ముందుకు తీసుకెళ్లారు. గుజరాత్ మోడల్ పేరుతో అభివృద్ధి నమూనాను బీజేపీ జాతీయస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసింది. 2013లో బీజేపీ మోడీని 2014 లోక్‌సభ ఎన్నికలకు ప్రధానమంత్రి అభ్యర్థిగా ముందుకు తీసుకొచ్చింది. అప్పటివరకు ప్రధానంగా గుజరాత్ నాయకుడిగా ఉన్న ఆయన ఒక్కసారిగా జాతీయ రాజకీయాల కేంద్రబిందువుగా మారారు. దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం, అభివృద్ధి నినాదం, బలమైన నాయకత్వం అనే అంశాలతో ఎన్నికలకు వెళ్లారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజారిటీ సాధించింది. మూడు దశాబ్దాల తర్వాత ఒక పార్టీకి లోక్‌సభలో సొంత మెజారిటీ రావడం ఆ ఎన్నికల ప్రత్యేకత. 2014 మే 26న నరేంద్ర మోడీ దేశ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.తొలి ఐదేళ్ల పాలన అనంతరం 2019లో మోడీ మరోసారి ప్రజాతీర్పును కోరారు. ఆ ఎన్నికల్లో బీజేపీ 2014 కంటే మరింత బలమైన ఫలితాన్ని సాధించింది. దీంతో రెండోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండో దఫా పాలనలో ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ, పౌరసత్వ సవరణ చట్టం వంటి నిర్ణయాలు దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. అయోధ్య రామమందిర నిర్మాణం కూడా ఈ కాలంలో జాతీయ రాజకీయాల్లో ప్రధానాంశంగా నిలిచింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా పూర్తి మెజారిటీ రాకపోయినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం సాధించింది. దీంతో మోడీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ప్రధానమంత్రిగా మోదీ పదవీకాలంలో స్వచ్ఛ భారత్, జన్‌ధన్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, జల్ జీవన్ మిషన్, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాలుగా నిలిచాయి.ప్రభుత్వ అధినేతగా పాతికేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న వేళ ప్రధాని మోడీ దేశప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓ కొత్త నినాదాన్ని ప్రజల ముందుకు తెచ్చారు. 2047 నాటికి భారత్‌ను వికసిత భారత్ గా, ఆత్మనిర్భర భారత్‌గా మార్చడమే మన ప్రధాన లక్ష్యమని, దీనిని మనం సాధించి తీరుతామని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. మనం చేసి తీరుతాం.. We Will Do It అంటూ మోడీ కొత్త నినాదం ఇచ్చారు. తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఒక ప్రభుత్వ అధినేతగా వరుసగా 25 ఏళ్లు సేవ చేసే అవకాశం వస్తుందని తాను ఏనాడూ ఊహించలేదని మోడీ చెప్పారు. ఈ మైలురాయిని చేరుకోవడానికి ప్రజల నిరంతర ఆశీస్సులే కారణమని, ఆ క్రెడిట్ అంతా ప్రజలకే దక్కుతుందని వినమ్రంగా చెప్పారు. 2001 అక్టోబర్ 7 నుంచి 2026 అక్టోబర్ 7 వరకు చూస్తే మోడీ ప్రయాణంలో ఒక ప్రత్యేకత స్పష్టంగా కనిపిస్తుంది. గుజరాత్ ముఖ్యమంత్రిగా మొదలైన ప్రభుత్వాధినేత పాత్ర మధ్యలో విరామం లేకుండా ప్రధానమంత్రి పదవిలో కొనసాగింది. కేంద్ర మంత్రివర్గం ఆయన 25 ఏళ్ల నిరంతర నాయకత్వాన్ని గుర్తిస్తూ ప్రత్యేక తీర్మానం చేసింది. మొత్తం మీద నరేంద్ర మోడీ పాతికేళ్ల అధికార ప్రస్థానం భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.దేశంలో కేవలం పథకాలను నిర్వహించడం కంటే.. ప్రజలు, వ్యాపారాలు, అధికారులతో ప్రభుత్వం వ్యవహరించే పద్ధతినే పూర్తిగా మార్చేయడం పాలనలో అతి పెద్ద మార్పు కిందకు వస్తుంది. దీని వెనక ఉన్న సూత్రం చాలా సులభం. మనం అనుకున్న సరైన ఫలితాన్ని సాధించడం, దాని స్థాయిని అంచనా వేయడం, పెద్ద ఎత్తున దానిని విస్తరించడాన్ని మరింత సులభతరం చేయడం. మోడీ నమ్ముకున్న ప్రాథమిక పాలన సూత్రం ఇదే. ఈ ఏకైక సూత్రంతోనే ఆయన సుదీర్ఘకాలంగా దేశాన్ని సమర్థంగా నడిపిస్తున్నారు.మోడీ పాలనా విధానంలో ప్రవేశపెట్టిన మార్పు ఏమిటంటే.. ప్రభుత్వం, పౌరులు, వ్యాపారవేత్తలు, అధికారుల మధ్య ప్రణాళికాబద్ధమైన సంబంధాన్ని సృష్టించడం. ఈ కొత్త విధానం పూర్తిగా జన్ విశ్వాస్ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. ఒకప్పుడు భారత భారీ జనాభాను పరిపాలనాపరమైన సవాలుగా మాత్రమే చూసేవారు.. ఇప్పుడు రూపుదిద్దుకుంటున్న సరికొత్త పాలనా వ్యవస్థ విభిన్నమైన అవకాశాలను అందిస్తోంది. డిజిటల్, సంస్థాగత వ్యవస్థలు సేవలనూ, మార్కెట్లనూ, అవకాశాలనూ ప్రజలందరికీ సమర్థంగా చేరవేసినప్పుడు.. ఆ భారీ పరిమాణమే దేశానికి అతిపెద్ద ప్రయోజనంగా మారుతుంది. ఈ పరిపాలనా నమూనా ఇప్పుడు కేవలం విధులను నిర్వహించే వ్యవస్థగా మాత్రమే లేదు. అది దేశ ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద ఆస్తిగా మారుతోంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగే క్రమంలో.. దేశానికున్న అత్యంత బలమైన వ్యూహాత్మక ప్రయోజనాల్లో ఒకటిగా ఈ నమూనా అవతరిస్తోంది.తనను తాను చాయ్ వాలాగా ప్రజలకు పరిచయం చేసుకున్న మోడీ.. ఇప్పటివరకూ ఆ ఇమేజ్ నుంచి దూరం కాకుండా జాగ్రత్తగా వ్యవహరించారు. మన్ కీ బాత్ పేరుతో దేశ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడే కార్యక్రమం కూడా మోడీకి మేలు చేసింది. వీలైనప్పుడల్లా ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే తీరు.. బహిరంగ సభల్లో నేరుగా ప్రజలతో మాట్లాడినట్టుగా ఉండే ప్రసంగాలు.. మోడీ భావాలను మరింతగా ప్రజలకు చేరువ చేస్తున్నాయి. మోడీ చెబుతున్న మాటలకు.. చేస్తున్న పనులకు పొంతన ఉంటోందన్న విషయం కూడా ప్రజలు గ్రహించేలా పాలన సాగుతోంది. హైవేల దగ్గర్నుంచి రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టుల దాకా భారత్ చాలా మారిందని మోడీ ప్రచారం చేస్తున్నారు. కావాలంటే గతంతో పోల్చి చూసుకోవాలని సవాల్ విసురుతున్నారు. ప్రజలు కూడా మార్పును గుర్తిస్తున్నారు. మెట్రో నగరాలపై మోడీ సర్కారు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ కూడా మోడీకి మంచి పేరు తీసుకొస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ విషయంలో రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ, అవసరమైతే నిబంధనల సడలింపులు వంటివి మోడీ రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నారనే దృష్టి కలగజేశాయి.మోడీ కారణంగా దేశ ప్రతిష్ఠ పెరిగిందనే ప్రచారం బలంగా జరుగుతోంది. ప్రజలు కూడా ఈ ప్రచారాన్ని నమ్ముతున్న పరిస్థితి ఉంది. మోడీ ప్రధానిగా ఉంటేనే.. భారత్ ప్రపంచ శక్తిగా ఉండగలదనే భావన బలపడేలా.. మోడీ సర్కారు కార్యాచరణ తీసుకుంటోంది.

# ఆర్టీఐ సమాచారం.. ఆలస్యమైతే కుదరదు!

ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత కీలకం. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని ఎందుకు ఆలస్యమవుతోంది? ప్రజాధనం ఎక్కడ ఖర్చవుతోంది? సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా? ప్రభుత్వ నిర్ణయాల వెనుక ఉన్న కారణాలేమిటి? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకునే హక్కును సామాన్యుడికి కల్పించిన చట్టమే సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ). అయితే సమాచారం పొందేందుకు చట్టం అవకాశం కల్పించినప్పటికీ, ఆచరణలో దరఖాస్తుదారులకు ఎదురవుతున్న జాప్యాలు, నిర్లక్ష్యం ప్రజాస్వామ్య స్ఫూర్తికి సవాలుగా మారకూడదు.సమాచార హక్కు చట్టం–2005 ప్రకారం సాధారణంగా ప్రజా సమాచార అధికారి దరఖాస్తు అందిన 30 రోజుల్లో సమాచారం అందించాలి. ఒక వ్యక్తి జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం అయితే 48 గంటల్లో ఇవ్వాల్సి ఉంటుంది. ఇతర ప్రజా అధికార సంస్థకు చెందిన సమాచారాన్ని కోరిన సందర్భాల్లో దరఖాస్తును సంబంధిత అధికారికి బదిలీ చేయడానికి చట్టంలో నిర్దిష్ట గడువు ఉంది. చట్టం స్పష్టంగా కాలపరిమితులను నిర్దేశించినప్పుడు, వాటిని పాటించకుండా దరఖాస్తుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పడం, సమాధానాల కోసం నెలల తరబడి వేచి ఉండేలా చేయడం సమర్థనీయం కాదు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్లు కదలకపోవడం, దరఖాస్తులకు స్పందన లేకపోవడం, అసంపూర్ణ సమాచారం ఇవ్వడం వంటి సమస్యలు సమాచార హక్కు లక్ష్యాన్ని దెబ్బతీసాయి. సమాచారం అడిగిన పౌరుడిని అనవసరమైన ప్రశ్నలతో ఇబ్బంది పెట్టడం, ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి పంపించడం వంటి పద్ధతులు ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తాయి. సమాచారం అందించడం అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విషయం కాదు. చట్టం కల్పించిన పౌర హక్కు అనే విషయాన్ని ప్రతి ప్రభుత్వ శాఖ గుర్తించాలి.సమాచారం గడువులోగా అందకపోతే లేదా చట్టబద్ధమైన కారణం లేకుండా తిరస్కరిస్తే, దరఖాస్తుదారుడు సంబంధిత మొదటి అప్పీలేట్ అధికారిని ఆశ్రయించవచ్చు. అక్కడ కూడా పరిష్కారం లభించకపోతే వర్తించే నిబంధనల ప్రకారం రాష్ట్ర లేదా కేంద్ర సమాచార కమిషన్‌ను సంప్రదించవచ్చు. సమాధానం ఇవ్వడంలో అనవసర జాప్యం, సమర్థనలేని తిరస్కరణ వంటి సందర్భాల్లో చట్టం జరిమానా విధించే అవకాశాన్ని కూడా కల్పించింది. అయితే ఈ నిబంధనలు కాగితాలకే పరిమితం కాకుండా అమలులో కనిపించాలి. అదే సమయంలో వ్యక్తిగత గోప్యత, చట్టంలోని మినహాయింపులు, ప్రజా ప్రయోజనం వంటి అంశాలను కూడా అధికారులు బాధ్యతగా పరిశీలించాలి.ప్రభుత్వాల బాధ్యత కేవలం దరఖాస్తులకు సమాధానాలు ఇవ్వడమే కాదు. చట్టం ప్రకారం ప్రజలకు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని వెబ్‌సైట్లలో, నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ ఖర్చులు, టెండర్లు, పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన చట్టబద్ధంగా వెల్లడించదగిన వివరాలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలి. ఇలా చేస్తే అనవసరమైన దరఖాస్తులు తగ్గడంతో పాటు అవినీతికి అవకాశాలు కూడా తగ్గుతాయి.మరోవైపు పౌరులు కూడా ఆర్టీఐని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి. నిర్దిష్టమైన ప్రశ్నలు అడగాలి, అవసరమైన వివరాలు స్పష్టంగా పేర్కొనాలి. వ్యక్తిగత కక్షలకు కాకుండా ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే




విధంగా సమాచారాన్ని వినియోగించాలి. సమాచారాన్ని కోరడం ఎంత ముఖ్యమో, దానిని ఆధారాలతో విశ్లేషించడం కూడా అంతే ముఖ్యం.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు బలంగా ఉన్నప్పుడే పాలనలో పారదర్శకత పెరుగుతుంది. ఆర్టీఐ దరఖాస్తులకు గడువులోగా సమాధానాలు ఇవ్వడం, అప్పీళ్లను త్వరగా పరిష్కరించడం, నిర్లక్ష్యానికి బాధ్యత నిర్ణయించడం ప్రభుత్వ వ్యవస్థలో భాగం కావాలి. సమాచారం కోసం ఎదురుచూసే పౌరుడికి జాప్యం కాదు.. సమాధానం అందాలి. ఆర్టీఐ చట్టం ఉద్దేశం నెరవేరాలంటే సమాచారం సకాలంలో అందించడమే ప్రభుత్వాల ప్రాధాన్యంగా మారాలి.

సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539
flashindia999@gmail.com

# సామాన్యుడి వంటింటిపై తీవ్ర భారం!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కందిపప్పు లేని వంటిల్లు ఉండదు. హోటల్స్.. ఫంక్షన్స్ శాకాహారమంటే కచ్చితంగా పప్పు, సాంబార్ ఉండాల్సిందే. అంతటి ప్రాధాన్యం కలిగిన కందిపప్పు మరింత ఖరీదు అవుతున్నది. మార్కెట్ లో కందిపప్పు ధరలు సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. గిరాకీకి తగినంత సరఫరా లేకపోవడంతో రిటైల్ మార్కెట్లో నాణ్యత బట్టి కంది ధర సుమారు రూ.90 నుంచి రూ.198 మేర పలుకుతున్నది. కిరాణ షాపుల్లో దొరికే లూజ్(సాధారణ) రకం కిలో రూ.90 నుంచి రూ.130 వరకు పలుకుతుండగా.. సూపర్ మార్కెట్లలో లభించే నాణ్యమైన లేదా బ్రాండెడ్ రకం కిలో రూ.140 నుంచి రూ.165కు పైగానే అమ్ముడవుతున్నది. ఇక సేంద్రియ(ఆర్గానిక్) కందిపప్పు వైపు మొగ్గుచూపే వారికి ధర మరింత షాకిస్తోంది. ఆర్గానిక్ పప్పు అర కేజీ ప్యాకెట్ ఏకంగా రూ.198 వరకు విక్రయిస్తుండటం గమనార్హం.

**పెరిగిన సాగు విస్తీర్ణం..**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఏయూ) నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో కంది సాగు గతేడాదితో పోలిస్తే కొంత మేర పెరిగింది. 2025-26 వ్యవసాయ సీజన్‌లో 1,92,792 హెక్టార్లలో(4.76 లక్షల ఎకరాలు)సాగుచేయగా, 2026-27 నాటికి అది 2,25,163 హెక్టార్లకు(5.56 లక్షల ఎకరాలకు) పెరిగింది. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా కంది సాగులో అగ్రస్థానంలో ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో సంగారెడ్డి, నారాయణపేట, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1.6 లక్షల టన్నుల దిగుబడి రానున్నట్టు అంచనా వేస్తున్నారు. అయితే కంది సాగు గతేడాదితో పోలిస్తే కాస్త పెరగడం సానుకూల అంశంగా కనిపిస్తున్నా.. వర్షాభావ పరిస్థితులతో దిగుబడులపై ఆందోళన వ్యక్తమవుతున్నది. మరోవైపు పెరుగుతున్న ధరలతో వంటింటిపై తీవ్ర భారం పడుతున్నది.

**దేశీయ కందికి డిమాండ్..**

స్థానికంగా మార్కెట్లకు కందులు రాక తగ్గడం, దాల్ మిల్లుల నుంచి డిమాండ్ పెరగడంతో హోల్‌సేల్ ధరలు పైకి ఎగబాకుతున్నాయి. 2025 ఆగస్టుతో పోలిస్తే 2026 ఆగస్టు నాటికి రాష్ట్రంలో కంది హోల్‌సేల్ ధరలు ఏకంగా 69.5శాతం పెరిగాయి. రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన తాండూరు వ్యవసాయ మార్కెట్ లో ఆగస్టు 29న క్వింటాలు కంది గరిష్ఠ ధర రూ.8,433 పలికింది. మయన్మార్, ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతులు ఆశించిన స్థాయిలో లేకపోవడం, చెన్నై పోర్టులో నిల్వలు తగ్గడంతో దేశీయ కందికి గిరాకీ పెరిగింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కందిపప్పు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8,450గా ఉంది. కంది నాణ్యతను భట్టి ట్రేడ్ అయ్యే అవకాశం ఉంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ ధరల ప్రకారం అక్టోబర్ 6 నాటికి సగటు రిటైల్ ధర కిలోకు రూ.126.65, సగటు హోల్‌సేల్ ధర క్వింటాల్‌కు రూ.11,738.18గా ఉంది.



## ఈసీ అధికారంలో ఉన్నవారికి కవచం కాదు..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన వెన్నెముక లాంటిదని, అది ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలో ఉన్నవారికి కవచంగా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈసీ నియామకాలు, దాని స్వతంత్రత, పనితీరుపై వస్తున్న ప్రశ్నలు మన రాజ్యాంగ ప్రజాస్వామ్య మూలాలనే తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' (ట్విట్టర్) వేదికగా కేంద్ర ప్రభుత్వ తీరుపై, ఈసీ వ్యవహార శైలిపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326తో పాటు 1950, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టాలు నిష్పక్షపాతమైన, నమ్మదగిన ఎన్నికల వ్యవస్థను కోరుతున్నాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఏ ఒక్క అర్హులైన ఓటరుకు కూడా వారి ఓటు హక్కును ఏకపక్షంగా నిరాకరించడానికి వీలులేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల సంఘంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని, ఈసీ పట్ల విశ్వాసాన్ని నిలబెట్టలేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని, ఈ వైఫల్యానికి ఆయన పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం అన్నింటి కంటే గొప్పదని హరీశ్ రావు కామెంట్ చేశారు.

# ఉపాధి హామీ పథకంలో అవినీతి బాగోతం



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి, స్థానికంగానే 125 రోజులు పనులు కల్పించాలనే లక్ష్యంతో వీబీజీ రామ్‌జీ పథకాన్ని జులై 1, 2026 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 2005లో యూపీఏ ప్రభుత్వం 100 రోజుల పనిదినాలతో పథకాన్ని ప్రారంభించింది. దానిని ఎన్డీఏ ప్రభుత్వంలో పేరు మార్చి పని కల్పించే రోజుల సంఖ్యను పెంచారు. దీని ద్వారా నిరుపేదలకు గ్రామాల్లోనే ఉపాధి లభిస్తోంది. అటు గ్రామాల రూపురేఖలు కూడా మారుతున్నాయి. కానీ.. ఈ పథకం అమలులో ఎన్నో లోపాలు వెలుగు చూస్తున్నాయి. ముఖ్యంగా నిధులు అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నాయి. తాజాగా రాష్ట్రంలో నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఉపాధి లక్ష్యం నీరుగారుతోందని, పథకం పేరు మార్చినా నిర్వహణ తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నిజామాబాద్ జిల్లాలోనే రూ.67 లక్షలు..**

ఇటీవల 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిజామాబాద్ జిల్లాలో సోషల్ ఆడిట్ జరిగింది. ఈ ఆడిట్‌లో అనేక లోపాలను టీమ్ గుర్తించింది. 11వందలకు పైగా అక్రమాలు జరిగినట్టు ఆడిట్‌లో తేలింది. కేవలం ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే రూ.67 లక్షలకు పైగా నిధులు పక్కదారి పట్టాయంటే.. రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడిన సిబ్బందికి నోటీసులు జారీ చేసి.. సొమ్మును రికవరీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ ఆఫీసర్లు అలా చేయడం లేదని, అధికారులకు తెలిసే ఈ అక్రమాలు జరుగుతున్నాయని రైతుకూలీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చినా అవినీతిని కట్టడి చేయడం సవాలుగా మారింది. వీబీజీరాంజీ పథకంలోనూ అదే పరిస్థితి నెలకొంది.

**అక్రమాలు ఇలా..**

చాలాచోట్ల చెరువుల్లో పూడికతీత పనులు చేయకున్నా.. చేసినట్టు లెక్కలు రాస్తున్నారు. ఒకవేళ పనులు జరిగినా.. చేసిన పనుల కంటే ఎక్కువ కొలతలు చూపిస్తున్నట్టు ఆడిట్‌లో తేలింది. ఇదే కాకుండా వనమహోత్సవం, మొక్కల పెంపకంలోనూ అక్రమాలు జరుగుతున్నాయి. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయినా.. వాటికి కూలీలు నీరు పోసి సంరక్షించారని డబ్బులు కాజేశారు. దీనికి సంబంధించి లక్షల రూపాయల అక్రమాలు జరిగినట్టు ఆడిట్ అధికారులు గుర్తిస్తున్నారు. మరోవైపు వీబీజీరాంజీలో పనిచేసే సిబ్బంది బంధువులు, లోకల్ లీడర్ల కుటుంబ సభ్యులు పనులకు రాకున్నా వారికి హాజరువేసి డబ్బులు తీసుకున్నట్టు గుర్తించారు. అయితే.. ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్ వచ్చిన తర్వాత ఇలాంటి అక్రమాలకు కాస్త బ్రేక్ పడింది. ఇలా అక్రమాలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో.. ఏడాదికి ఒకసారి కాకుండా తరుచూ సోషల్ ఆడిట్ నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నిధులు కాజేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని.. బాధ్యులపై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేయాలని రైతుకూలీ సంఘాలు కోరుతున్నాయి. మండల, జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్ వద్దు..





**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ట్యాంక్ బండ్‌పై బర్త్ డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు అంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ తల్లిదండ్రులు, యువతకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్‌తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి పుట్టిన రోజు వేడుకలు జరపవద్దని కోరారు. సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుండటం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పుట్టినరోజు నాడే మరణించిందని, ఆమె తండ్రి కూడా చనిపోవడంతో బాధాకరం అని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తమ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ప్రాణాలు నిలపలేకపోయామని ఆవేదన చెందారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్ బండ్ పై ప్రమాద స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అక్కడ జరుగుతున్న ప్రమాదాలపై వివిధ ప్రభుత్వ విభాగాలతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించామన్నారు. పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుక అని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేశారు. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం ఉండకపోవడంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయన్నారు. అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఎంతమాత్రం వివేకం కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలని చెప్పారు. అసలు ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. గతంలోనే జీహెచ్ఎంసీ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. పోలీసులు నిరంతరం పహారా కాస్తూ అక్కడికి వచ్చేవారిని పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి విషాదాలు పునరావృతమవుతున్నాయన్నారు. కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని చెప్పారు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబరాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## భారత పైలట్ స్మిత్ మచ్చర్‌కు ఇజ్రాయెల్ అత్యున్నత పౌర సాహస పురస్కారం




**ఢిల్లీ :** భారత పైలెట్ స్మిత్ మచ్చర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఫ్లై దుబాయ్ విమానంలో తన ప్రాణాలను లెక్కించేయకుండా కోపైలెట్‌తో పోరాడి 174మంది ప్రాణాలను కాపాడినందుకు గానూ ఇజ్రాయెల్ ప్రభుత్వం అరుదైన గౌరవం ప్రకటించింది. ఆ దేశ అత్యున్నత పౌర సాహస పురస్కారాన్ని మచ్చర్‌కు అందించనున్నట్టు ఆ దేశ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ వెల్లడించారు. మచ్చర్ కోలుకున్న తరవాత స్వయంగా పురస్కారాన్ని అందజేస్తామని చెప్పారు. ఇక ఇప్పటికే కోపైలట్‌ను సాహసోపేతంగా పట్టుకున్న ఆరుగురు ఇజ్రాయెల్ పౌరులకు సైతం హెర్జోగ్ పౌర సాహస పురస్కారాలను అందించారు. తాలి మేనెస్, జ్వికా మేనెస్, యానివ్ హయూన్, డాక్టర్ షోటా ముసాయేవ్, అసఫ్ రాజువాన్, ఓర్ పార్డిలోవ్‌లను జెరూసలేంలోని అధ్యక్ష భవనంలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. మచ్చర్ కోలుకున్నత తరవాత ఆయనకు ఇజ్రాయెల్ పౌర సాహస పురస్కారం అందించనున్నారు.

# పుదుచ్చేరిలో ఎన్ఆర్ కాంగ్రెస్ హవా

**తమిళనాడు :** దేశంలో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. అక్టోబర్ 2026 ఉప ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఎన్నికల సంఘం వెల్లడించిన తొలి రౌండ్ ట్రెండ్స్ ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా తమిళనాడులో సీఎం విజయ్ నేతృత్వంలోని నూతన రాజకీయ పార్టీలైన తమిళగ వెట్రి కజగం ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తుండటం విశేషం. మధురాంతకం నియోజకవర్గంలో మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యింది. ఈ స్థానంలో అధికార తమిళగ వెట్రి కజగం అభ్యర్థి కే. మారగతం కుమారవేల్ 3,571 ఓట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. డీఎంకే అభ్యర్థి ఐ.పరంధామన్ 2,611 ఓట్లతో రెండో స్థానంలో ఉండగా, అన్నాడీఎంకే అభ్యర్థి ఎస్.కనితసంపత్ 2,078 ఓట్లతో తర్వాతి స్థానంలో నిలిచారు.

**ధారాపురంలో నువ్వా.. నేనా?**

ఇక ధారాపురం నియోజకవర్గంలో హోరాహోరీ పోరు నెలకొంది. మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు ముగిసేసరికి అన్నాడీఎంకే, టీవీకే మధ్య తీవ్ర పోటీ కనిపిస్తోంది. అన్నాడీఎంకే అభ్యర్థి కే.భానుమతి 2,639 ఓట్లతో అత్యంత స్వల్ప ఆధిక్యంలో ఉన్నారు. తమిళగ వెట్రి కజగం అభ్యర్థి పి.సత్యభామ 2,634 ఓట్లతో కేవలం 5 ఓట్ల తేడాతో తీవ్రంగా వెనుకంజలో ఉంటూ గట్టి పోటీ ఇస్తున్నారు. ఇక డీఎంకే అభ్యర్థి ఎస్.సుగన్య 2,019 ఓట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.

**తట్టాంచావడిలో NR కాంగ్రెస్ ముందంజ..**

పుదుచ్చేరిలోని తట్టాంచావడి నియోజకవర్గ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎన్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తన జోరును కొనసాగిస్తోంది. రెండో రౌండ్ ఓట్ల లెక్కింపు ముగిసే సమయానికి ఆ పార్టీ అభ్యర్థి 6,885 ఓట్లుతో భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకున్నారు. ఆ తరువాత స్థానంలో 2,366 ఓట్లుతో కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నారు.

**ఏకపక్షంగా నగావ్ ఫలితం..**

ఇక అస్సాంలోని నగావ్ పార్లమెంటరీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బీజేపీ దూకుడు ప్రదర్శిస్తోంది. ఆ పార్టీ అభ్యర్థి దేవాశిష్ శర్మ 17,462 ఓట్లతో భారీ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. రెండో స్థానంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి సిబమోని బోరా 2,756 ఓట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నారు.

**రెజినగర్, నందిగ్రామ్‌లో బీజేపీ హవా..**

గర్పశ్చిమ బెంగాల్‌లోని రెజినగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపులో రెండో రౌండ్ ముగిసేసరికి బీజేపీ అభ్యర్థి భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించారు. ఈ రౌండ్లో బీజేపీ 20,415 ఓట్లతో ముందంజలో నిలవగా, ఏయూజేపీ 3,865 ఓట్లు, కాంగ్రెస్ 1,291 ఓట్లు, మమత ఏఐటీసీ 753 ఓట్లు, సీపీఐ(ఎం) 541 ఓట్లు సాధించి తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అలాగే, పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిష్టాత్మకమైన నందిగ్రామ్ అసెంబ్లీ ఉప ఎన్నికల రెండో రౌండ్ ఓట్ల లెక్కింపులోనూ బీజేపీ తన ఆధిపత్యాన్ని చాటుకుంటోంది. రెండో రౌండ్ పూర్తయ్యే సమయానికి బీజేపీ 24,056 ఓట్లతో దూసుకెళ్తుండగా, కాంగ్రెస్ 4,365 ఓట్లు, సీపీఐ 871 ఓట్లు సాధించి ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.



FICE OF THE JOINT COMMISSIONER OF POLICE: TRANSPORT RANGE, PHQ, 3rd FL JAI SINGH ROAD, NEW DELHI

/SO/Jt. CP/Tpt. Range, dated, New Delhi, the 08.10.2026.

Sh. Vikas Kumar,
Managing Director,
Delhi Metro Rail Corporation (DMRC),
Barakhamba Road, New Delhi

Subject :- Regarding closing of entry/exit gates of Metro Station on 09th and 10th Oct

[illegible]

It is therefore, requested to kindly issue necessary directions to the concerned DMRC officers/staff for taking appropriate measures in this regard.

Delhi Metro Police Control Room Numbers: 22183903, 8745001709 & [illegible]

Joint Commissioner of Police, Transport Range: New Delhi

[illegible] /SO/Jt. CP/Tpt. Range, dated, New Delhi, the 08.10.2026.

## 57 మెట్రో స్టేషన్ల గేట్లు మూసివేత

**ఢిల్లీ :** కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. రేపు రాజధాని ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 10న జంతర్ మంతర్, న్యూఢిల్లీ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరగనున్న నిరసనలు, ఆందోళనకారుల కదలికలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 57 మెట్రో స్టేషన్ల ఎంట్రీలు, ఎగ్జిట్ గేట్లను తాత్కాలికంగా మూసివేయనున్నారు. ఈ విషయాన్ని ఇవాళ ఢిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్ కార్యాలయం నుంచి అధికారిక సమాచారం వెలువడింది. డీఎంఆర్‌సీ ఉత్తర్వుల ప్రకారం.. అక్టోబర్ 9 అంటే ఇవాళ రాత్రి 9 గంటల నుంచి ఈ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అక్టోబర్ 10న కూడా ఈ ఆంక్షలు కొనసాగుతాయి. జాన్‌పథ్, రాజీవ్ చౌక్, పటేల్ చౌక్, న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు, కాశ్మీర్ గేట్, చాందినీ చౌక్ వంటి కీలక ప్రాంతాలతో సహా మొత్తం 57 మెట్రో స్టేషన్లలో ఈ నిబంధనలు వర్తించనున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఈ స్టేషన్ల గుండా వెళ్లే మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని కూడా తగ్గించే అవకాశం ఉంది.

**రేపు ఢిల్లీకి వచ్చే పలు రైళ్లు రద్దు..**

ఢిల్లీలో తలపెట్టిన నిరసనలు, భారీ ట్రాఫిక్ రద్దీ, భద్రతా కారణాల దృష్ట్యా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు చేరుకునే పలు రైళ్లపై దీని తీవ్ర ప్రభావం పడనుంది. అక్టోబర్ 10 ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు రైళ్ల రాకపోకలపై ప్రత్యేక ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ఈ నేపథ్యంలో అక్టోబర్ 9 మధ్యాహ్నం 2 గంటల తర్వాత వివిధ ప్రాంతాల నుండి బయలుదేరాల్సిన కొన్ని మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లుగా రైల్వే అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి ప్రయాణ ప్రణాళికలను సర్దుబాటు చేసుకోవాలని సూచించారు.




## టార్గెట్ సివిల్ సప్లై అధికారి

**ఖమ్మం,ఫ్లాష్ ఇండియా :** ఖమ్మం జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి విరుచుకుపడ్డారు. పౌర సరఫరాల శాఖ (సివిల్ సప్లైస్) అధికారి నరసింహారావును లక్ష్యంగా చేసుకుని శుక్రవారం ఉదయం నుంచే ఏసీబీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. ఏకకాలంలో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, హైదరాబాద్ సహా మొత్తం ఏడు వేర్వేరు ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఈ తనిఖీలు చేపట్టాయి. ఖమ్మంలో ఉన్న నరసింహారావుకు చెందిన రెండు విలాసవంతమైన భవనాల్లో అధికారులు తీవ్రంగా సోదాలు జరుపుతున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలోనే ఈ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సోదాలు కొనసాగుతుండగా, ఇళ్లకు సంబంధించిన కీలక పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు ఏసీబీ అధికారుల అధికారిక ప్రకటన అనంతరం తెలియాల్సి ఉంది.

## ఓటు కోసం.. దరఖాస్తుల హోరు

- కొత్తగా ఓటరు నమోదుకు స్పందన
- ఉమ్మడి జిల్లాలో 1,45,715 మంది దరఖాస్తులు
- రాజేంద్రనగర్ నియోజకవర్గంలో
- అత్యధికంగా 26,521 అప్లికేషన్లు
- 1314 మంది ప్రవాస భారతీయులు దరఖాస్తు



**రంగారెడ్డి,ఫ్లాష్ ఇండియా :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఓటు హక్కు నమోదు కోసం 1,45,715 మంది దరఖాస్తు చేసుకున్నారు. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, ఓటరు వివరాల్లో సవరణలకు సంబంధించిన ఫారం-6, ఫారం-6ఎ, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగియడంతో వీటి వివరాలను ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లాలో కొత్త ఓటు కోసం ఫారం-6 ద్వారా 74,375 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎన్ఆర్ఐలు ఫారం-6ఎ ద్వారా 804 మంది, ఓటు తొలగింపు కోసం ఫారం-7 ద్వారా 2,223 దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల పేర్లు మార్పు, సవరణలు, చిరునామా మార్పు తదితరాలకు సంబంధించిన ఫారం-8 ద్వారా 68,002 దరఖాస్తులు అందాయి. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొత్త ఓటు కోసం ఫారం-6 ద్వారా 64,167 మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే ఫారం- 6ఏ ద్వారా 561 మంది, ఫారం 7 ద్వారా ఓటు తొలగింపు కోసం 1,749 దరఖాస్తులు రాగా, వివరాల మార్పు కోసం ఫారం 65,414 దరఖాస్తులు వచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ముగియడంతో వీటికి సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులను నవంబర్ 5 లోగా పరిష్కరించి 9వ తేదీన తుది జాబితాలో ప్రచురిస్తారు. సర్ తుది జాబితా వెలువడిన తర్వాత కూడా 18 ఏళ్లు నిండిన అర్హులైన యువత, ఇప్పటి వరకు ఓటరు నమోదు చేసుకోని వారు కూడా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని సీఈఓ వెల్లడించారు.

**రాజేంద్రనగర్‌లో అత్యధికంగా...**

జిల్లాల వారీగా చూస్తే రంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఓటు హక్కు కోసం అత్యధికంగా 74,375 మంది దరఖాస్తు చేసుకున్నారు. మేడ్చల్ జిల్లాలో 64,863, వికారాబాద్ జిల్లాలో 6,477 దరఖాస్తులు అందాయి. నియోజకవర్గాల వారీగా చూస్తే రాజేంద్రనగర్‌లో 26,521 మంది అత్యధికంగా దరఖాస్తు చేసుకోగా, కుత్బుల్లాపూర్‌లో 17,881, శేరిలింగంపల్లిలో 16520 దరఖాస్తులు అందాయి. అతి తక్కువగా కల్వకుర్తిలో 1363 దరఖాస్తులు వచ్చాయి.

# గూడూరులో కోతులు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే మా ధ్యేయం

## గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్



**గూడూరు,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** గూడూరు మెజార్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొంతకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల బాధ నుండి విముక్తి పొందెందుకు శాశ్వత పరిష్కారం దిశగా గ్రామపంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది ఈ సందర్భంగా సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్. ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలోని కోతులన్నింటిని పట్టించేందుకు ప్రత్యేక వ్యక్తులను తీసుకొచ్చి గ్రామంలో సంచరించుచున్న కోతులను పట్టించి వాటి నుండి విముక్తి పొందెందుకు అడుగులు వేశారు కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో ఇళ్లపైకి రావడం స్థానిక ప్రజలపై వృద్ధులు పిల్లలపై దాడులకు తెగబడటంతో ప్రజలు తీవ్ర భయాందోళన గురవుతున్నారాణి పేద ప్రజల రక్షణ లక్ష్యంగా సురక్షితంగా కోతులను పట్టుకొని అటవీ ప్రాంతానికి తరలించి గూడూరు ప్రజలకు అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. వార్డు సభ్యులు ఇనుముల ఏకాంబరం. వాంకుడోత్ శ్రీనివాస్. చీరబోయిన కుమార్. పత్యం వెంకన్న. గార్లపాటి శిరీష రాజేష్. గోనే శిరీష శోభన్. మండల నాయకులు పంజరబోయిన శ్రీనివాస్. వాంకుడోత్ భద్రమ్మ. మాలోత్ వినోద. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముందుండాలి



**గూడూరు,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాబోయే ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సన్నాహక సమావేశానికి మానుకోట మాజీ ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్. ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని ప్రతి గ్రామంలో నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ప్రభుత్వ వ్యతిరేకత ప్రతిబింబించేలా ఫలితాలు రావాలంటే ఓటర్ నమోదులో జాగ్రత్త వహించి పదవ తారీఖున జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఓటర్ నమోదులో నాయకులు ఎంత ముందుంటే అంత మెజార్టీతో గెలుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచడానికి పట్టభద్రులు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరే దిశగా అడుగుల ముందుకు వేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్. వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు. మండల నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్. వేణు మాధవరెడ్డి. భూక్య సురేష్. బెజ్జం రమేష్. బోడ ఎల్లయ్య. దామెర స్టాలిన్. నూకల అశోక్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాన్యవర్ కాన్షీరామ్‌కు ఘన నివాళులు



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు, ప్రముఖ రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త మాన్యవర్ కాన్షీరామ్ 20 వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిఈ సందర్భంగా కాన్షీరామ్ బహుజనుల హక్కుల సాధన, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు పాల్గొని మాన్యవర్ కాన్షీరామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**మిర్యాలగూడ ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:**

మిర్యాలగూడ పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ నందు ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూలతో బతుకమ్మను పేర్చి సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ తెరిసా,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**గూడూరు,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ దేశి సురేష్ గుప్తా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు ఎన్నికలను విద్యావంతులు భారతీయ జనతా పార్టీని బలపరుస్తారని దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విద్యావంతుల దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పురి వెంకన్న. మండల ఎమ్మెల్సీ కన్వీనర్ మాలోత్ బాలు నాయక్. కో కన్వీనర్లు తాటి శ్రావణి. బూరుగు సాయి కుమార్. మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ అనిల్. వార్డు సభ్యులు గుగులోత్ వినోద. శ్రీను. జిల్లా నాయకులు వాంకుడోత్ మోతిలాల్. పడాల నాగరాజు. చెల్పురి రాజు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బోడ వెంకన్న. మండల నాయకులు గూగులోత్ దేవేందర్. గుండెబోయిన మల్లేష్. కోరే అనిల్. తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ






**వికారాబాద్ జిల్లా/ చౌడాపూర్. మండలం, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:**

కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామకృష్ణ సార్ , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సింగర్ మౌని నర్సింలు, శ్రావణి టీచర్, సుకన్య టీచర్, దీపిక టీచర్, జంగమ టీచర్, అనూష టీచర్, నగేష్ సార్, విద్యార్థులు, బతుకమ్మ ఆటపాటలతో , నృత్య ప్రదర్శనతో, కోలాటాలతో సంబరాల్లో పాల్గొని విజయవంతం చేశారు.

# దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే సహించేది లేదు..

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:**

శనివారం నుంచి ప్రారంభమయ్యే దసరా సెలవుల్లో పాఠశాలలు, కళాశాలల్లో తరగతులు నిర్వహించకుండా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మిర్యాలగూడ టౌన్ జాయింట్ సెక్రటరీ వరుణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవులను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని, సెలవుల సమయంలో విద్యార్థులను తరగతులకు హాజరు కావాలని ఒత్తిడి చేయడం,ప్రత్యేక తరగతుల పేరుతో బోధన కొనసాగించడం వంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు చదువుతో పాటు విశ్రాంతి తీసుకోవడానికి, కుటుంబ సభ్యులతో సమయం గడపడానికి సెలవులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై అధికారులు తనిఖీలు చేపట్టి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని వరుణ్ స్పష్టం చేశారు.

# మీ ఓటు-మీ హక్కు, మీ బాధ్యత!

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు న్యాయవాది బొడ్డు ఆంజనేయులు పిలుపు



**నల్లగొండ జిల్లా/చింతపల్లి, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రజలకు లభించిన శక్తివంతమైన ఆయుధమని, ప్రభుత్వాలకు ప్రజల పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేయడానికి రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది బొడ్డు ఆంజనేయులు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఎన్నికల నిబంధనల ప్రకారం ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసి, సంబంధిత ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారు తమ ఓటు హక్కును పొందేందుకు ముందుకు రావాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత ఎన్నికల కోసం వర్తించే నిబంధనలను పరిశీలించి, అవసరమైన విధంగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, పట్టభద్రులు తమ హక్కులపై అవగాహన పెంచుకొని ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని బొడ్డు ఆంజనేయులు పేర్కొన్నారు.

# రైతుల పొలాలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలి



**నల్లగొండ జిల్లా/దేవరకొండ, చింతపల్లి , ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:**

వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా అందించాలని, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలను తక్షణమే నివారించి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బీల్యా నాయక్ డిమాండ్ చేశారు. వ్యవసాయానికి కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో విద్యుత్ అందక వ్యవసాయ మోటార్లు పనిచేయకపోవడం, పంటలకు అవసరమైన సాగునీరు అందకపోవడం వల్ల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాత్రివేళల్లో కూడా విద్యుత్ కోసం రైతులు పొలాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని తెలిపారు.

**కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించాం**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అందించామని కేతావత్ బీల్యా నాయక్ గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. రైతులకు నిరంతరాయ విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఆచరణలో అమలు చేసి, క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**విద్యుత్ అంతరాయాలతో రైతులకు అదనపు భారం**

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటం, వోల్టేజీలో హెచ్చుతగ్గులు చోటుచేసుకోవడం వల్ల వ్యవసాయ మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులపై మరింత ఆర్థిక భారం పడకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడంతో పాటు సాగునీటి సమస్యలను పరిష్కరించి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను విస్మరించకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కేతావత్ బీల్యా నాయక్ స్పష్టం చేశారు. రైతులకు అండగా నిలవడం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం బీఆర్ఎస్ పార్టీ బాధ్యతగా భావిస్తుందని తెలిపారు.

# పూస్కుపల్లి ఇసుక క్వారీలో అడ్డగోలు వసూళ్లు!

### ఇసుక ఆఖరి దశకు చేరడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం?

### సన్నపు ఇసుక లోడింగ్ పేరుతో లారీకి రూ.2,700 నుంచి రూ.3,000 వరకు వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు

### టీజీఎండీసీ అధికారుల పర్యవేక్షణ ఏదీ? చర్యలు ఎప్పుడు?



**మహాదేవపూర్, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** నిబంధనలు అమలు చేయాల్సిన చోటే అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మహాదేవపూర్ మండలంలోని పూస్కుపల్లి ఇసుక క్వారీలో ఇసుక నిల్వలు ఆఖరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సన్నపు ఇసుక లోడింగ్ పేరుతో లారీ యజమానుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. లారీకి రూ.2,700 నుంచి రూ.3,000 వరకు లోడింగ్ ఛార్జీల రూపంలో వసూలు చేస్తున్నారని లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అదనపు రుసుములు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**నిబంధనలు ఒకవైపు.. వసూళ్లు మరోవైపు!**

ప్రభుత్వం అదనపు రుసుములు వసూలు చేయరాదని ఆదేశించినప్పటికీ, క్వారీలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సన్నపు ఇసుక లోడింగ్ పేరుతో ఒక్కో లారీకి వేల రూపాయలు వసూలు చేస్తుండటంతో రవాణా రంగంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని లారీ యజమానులు వాపోతున్నారు. ఇసుక కొనుగోలు ధరతో పాటు ఇతర ఖర్చులు భరించాల్సి వస్తున్న తరుణంలో, అదనపు ఛార్జీల భారం తమకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**క్వారీ ఖాళీ అవుతున్న వేళ.. వసూళ్ల జోరు పెరిగిందా?**

పూస్కుపల్లి క్వారీలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పట్టి తవ్వకాలు ఆఖరి దశకు చేరుకుంటున్నాయనే నేపథ్యంలో, అక్కడి కార్యకలాపాలపై పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఇదే సమయంలో అదనపు వసూళ్ల ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. క్వారీలో వసూలు చేస్తున్న మొత్తాలకు అధికారిక అనుమతి ఉందా? ఉంటే ఏ నిబంధనల ప్రకారం వసూలు చేస్తున్నారు? ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు లారీ యజమానుల నుంచి వినిపిస్తున్నాయి.

**టీజీఎండీసీ అధికారులు పర్యవేక్షణ అవసరం?**

క్వారీల నిర్వహణను పర్యవేక్షించాల్సిన తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) అధికారులు ఈ ఆరోపణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అదనపు రుసుములు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. క్వారీలో అమలవుతున్న లోడింగ్ ఛార్జీల వివరాలు, వసూళ్ల రికార్డులు, అనుమతించిన రుసుములపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు.

**వసూళ్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

పూస్కుపల్లి ఇసుక క్వారీలో లారీకి రూ.2,700 నుంచి రూ.3,000 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై టీజీఎండీసీ అధికారులు తక్షణమే స్పందించాలని లారీ యజమానులు కోరుతున్నారు. అదనపు రుసుములకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. క్వారీలో పారదర్శకమైన విధానాన్ని అమలు చేసి, లారీ యజమానులపై అనవసరపు ఆర్థిక భారం పడకుండా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తారా? లేక పూస్కుపల్లి క్వారీలో ఆరోపణలు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.



# మాజీ దిగ్గజం వార్నింగ్!

భారత క్రికెట్‌లో సంచలనంగా మారిన యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీపై దిగ్గజ క్రికెటర్, 1983 ప్రపంచ కప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అద్భుతమైన ప్రతిభ ఉన్నప్పటికీ ఇప్పుడే అతడిని తదుపరి సూపర్‌స్టార్‌గా అభివర్ణించడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డాడు. గతంలో అపార ప్రతిభతో వెలుగులోకి వచ్చి, ఆ తర్వాత కనుమరుగయిపోయిన వినోద్ కాంబ్లీని ఉదాహరణగా ప్రస్తావించాడు. వైభవ్ తన ప్రతిభను దీర్ఘకాలం నిలబెట్టుకోవాలంటే రాబోయే కొన్నేళ్లు అత్యంత కీలకమని కపిల్ దేవ్ సూచించాడు.

**బుడ్డోడిపై భారీగా అంచనాలు:**

కేవలం 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. 2026 అండర్–19 ప్రపంచ కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి భారత్ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం ఐపీఎల్ 2026లోనూ చెలరేగాడు. 776 పరుగులు సాధించి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. 237కు పైగా స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ ప్రదర్శనలతో వైభవ్‌కు ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టు నుంచి పిలుపు వచ్చింది. ఇటీవల ఆసియా క్రీడలు 2026లోనూ ఆడాడు. దీంతో బుడ్డోడిపై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే కేవలం కొన్ని అద్భుత ఇన్నింగ్స్‌ల ఆధారంగా భవిష్యత్తు గురించి నిర్ణయానికి రావద్దని కపిల్ దేవ్ అంటున్నాడు.

**ఇలా వచ్చి అలా వెళ్ళిపోయాడు:**

'వైభవ్‌కు అద్భుత ప్రతిభ ఉంది. కానీ ఇంతటి ప్రతిభతో క్రికెట్‌లోకి వచ్చి, ఆ తర్వాత కనుమరుగైన ఆటగాళ్లు చాలామంది ఉన్నారు. వినోద్ కాంబ్లీని చూడండి. ఇలా వచ్చి అలా వెళ్ళిపోయాడు. అంచనాలు అందుకోకపోవడమే కారణం. వైభవ్‌కు మరో మూడేళ్ల సమయం ఇవ్వాలి. అతడి జీవనశైలి, ఆలోచనా విధానం మారే కొద్దీ తనను తాను ఎలా మలుచుకుంటాడన్నదే ముఖ్యం. ప్రస్తుత ప్రదర్శనల కంటే రాబోయే రెండేళ్లలో అతడు ఎలా ఎదుగుతాడన్నదే ముఖ్యమైన విషయం' అని కపిల్ దేవ్ పేర్కొన్నాడు.

**రెండో టీ20లో కూడా చోటు కష్టమే:**

భారత మాజీ బ్యాటర్ వినోద్ కాంబ్లీ ఒకప్పుడు అసాధారణ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అయితే అతడి కెరీర్ ఆశించినంత సుదీర్ఘంగా కొనసాగలేదు. యువ ఆటగాళ్లకు ప్రతిభతో పాటు క్రమశిక్షణ, సరైన ఆలోచనా విధానం, ఆటపై నిరంతర దృష్టి కూడా అవసరమని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు. వైభవ్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ.. అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణించడం, ఒత్తిడిని ఎదుర్కోవడం, ఆటలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఎదగడం అతడి భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. అందుకే యువ ఆటగాడిపై అనవసరమైన ఒత్తిడి పెంచకుండా, అతడికి ఎదగడానికి తగిన సమయం ఇవ్వాలని కపిల్ సూచించాడు. ప్రస్తుతం బుడ్డోడు వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఆడుతున్నాడు. సంజు శాంసన్ జట్టులో ఉండడంతో మనోడికి ఈరోజు జరిగే రెండో టీ20లో కూడా చోటు కష్టమే.

# ఇద్దరు కీలక ఆటగాళ్లు దూరం



భారత్‌తో త్వరలో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు న్యూజిలాండ్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు కీలక ఆటగాళ్లు మార్క్ చాప్మన్, జాక్ ఫౌల్కెస్ గాయాల కారణంగా టీ20 సిరీస్ మొత్తానికి దూరమయ్యారు. గత నెలలో జరిగిన యూరోపియన్ టీ20 లీగ్‌లో ఎడమ తొడ కండరాల గాయానికి గురైన చాప్మన్.. టీ20 సిరీస్ మొత్తానికి రూల్డ్ అవుట్ అయ్యాడు. అయితే, భారత్‌తో జరిగే వన్డే సిరీస్ నాటికి ఆయన కోలుకునే అవకాశం ఉన్నా.. అది కష్టమేనని తెలుస్తోంది. మరోవైపు జాక్ ఫౌల్కెస్ కుడి హిప్ ఫ్లెక్సర్ గాయంతో తీవ్ర ఇబ్బందిడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఇద్దరి స్థానంలో ఆల్‌రౌండర్ జోష్ క్లార్క్సన్, పేస్ బౌలర్ బ్లేర్ టిక్నర్‌లను 16 మంది సభ్యుల జట్టులోకి ఎంపిక చేసినట్లుగా హెడ్ కోచ్ రాబ్ వాల్టర్ వెల్లడించారు. కాగా, అక్టోబర్ 22 నుంచి క్రైస్ట్‌చర్చ్ వేదికగా భారత్–న్యూజిలాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. గతంలో ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో కివీస్ జట్టు ఓటమిపాలైన విషయం తెలిసిందే.

# కొత్త సారథిగా కుశాల్ మెండిస్





శ్రీలంక టెస్ట్ క్రికెట్ జట్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ జట్టు టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆల్‌రౌండర్ ధనంజయ డి సిల్వా తన పదవికి తక్షణమే రాజీనామా చేశారు. అతడి స్థానంలో నూతన టెస్ట్ కెప్టెన్‌గా అనుభవజ్ఞుడైన బ్యాటర్ కుశాల్ మెండిస్‌ను శ్రీలంక క్రికెట్ బోర్డు నియమించింది. జనవరి 2024లో దిముత్ కరుణరత్నే నుంచి టెస్ట్ బాధ్యతలు చేపట్టిన 35 ఏళ్ల ధనంజయ డి సిల్వా.. మొత్తం 18 టెస్టుల్లో శ్రీలంక జట్టును నడిపించి 7 మ్యాచ్‌ల్లో విజయాలు అందించారు. అయితే, తదుపరి తర ఆటగాళ్లకు నాయకత్వ బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందని భావించి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా సెలక్షన్ కమిటీకి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ, భవిష్యత్తులోనూ ఒక ఆటగాడిగా జట్టుకు అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

**పాకిస్థాన్ టూర్ బిగ్ ఛాలెంజ్..**

ఇప్పటికే వన్డే, టీ20 జట్లకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న 31 ఏళ్ల కుశాల్ మెండిస్.. ఇకపై టెస్ట్ జట్టు పగ్గాలు కూడా చేపట్టనున్నారు. కుశాల్ మెండిస్ ఇప్పటి వరకు శ్రీలంక తరఫున 75 టెస్టులు ఆడి 4,836 పరుగులు సాధించారు. నవంబర్ 9 నుంచి రావల్పిండి వేదికగా పాకిస్థాన్‌తో ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కుశాల్ మెండిస్‌కు కొత్త కెప్టెన్‌గా తొలి అసైన్‌మెంట్ కానుంది.



# రెండో టీ20 మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ..?

టీమిండియా మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ ఎంఎస్ ధోనీ మరోసారి వార్తల్లో నిలిచాడు. భారత్, వెస్టిండీస్ మధ్య రెండో టీ20 మ్యాచ్ ఈరోజు రాత్రి రాంచీలో జరగనుంది. ధోనీ సొంతూరు కావడంతో మహీ ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు స్టేడియానికి వస్తాడనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించి చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) కోసం మహీ ఓ కీలక బాధ్యత తీసుకోబోతున్నాడనే వార్తలు క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్‌ను సీఎస్‌కే జట్టులోకి తీసుకొచ్చేందుకు ధోనీ ప్రయత్నించనున్నాడనే ప్రచారం సాగుతోంది. ఇందుకోసమే ఈరోజు మ్యాచ్‌కు హాజరవుతున్నాడట. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయలేకపోయింది. సంజు శాంసన్ జట్టులోకి వచ్చినప్పటికీ.. వచ్చే సీజన్‌లో బ్యాటింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఆలోచనలో ఫ్రాంచైజీ ఉంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్‌లో సంజుకు తోడుగా మరో నాణ్యమైన ఓపెనర్‌ను తీసుకోవడంపై దృష్టి సారించినట్లు సమాచారం. న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే తర్వాత విదేశీ ఓపెనింగ్ విభాగంలో ప్రత్యామ్నాయం కోసం సీఎస్‌కే చూస్తోంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ పేరు తెరపైకి వచ్చింది. హోప్‌ను జట్టులోకి తీసుకుంటే టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం లభిస్తుందని ఫ్రాంచైజీ భావిస్తోందట. ఇటీవల భారత్‌తో జరిగిన మూడో వన్డేలో షై హోప్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. ఎంఎస్ ధోనీతో జరిపిన సంభాషణ తన బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడిందని హోప్ చెప్పాడు. దీంతో ధోనీ అతడిని సీఎస్‌కేలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించవచ్చనే ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ధోనీ నిజంగా హోప్‌తో సంప్రదింపులు జరుపుతున్నాడా? సీఎస్‌కే యాజమాన్యం అతడిని కొనుగోలు చేయాలని నిర్ణయించిందా? అనే విషయాలపై స్పష్టత లేదు. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఆటగాళ్ల రిటెన్షన్ ప్రక్రియ, వేలం నేపథ్యంలో ఫ్రాంచైజీలు తమ జట్ల కూర్పుపై దృష్టి సారించాయి. ఈ క్రమంలో సీఎస్‌కే షై హోప్‌ను తీసుకుంటుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. చూడాలి మరి ఈరోజు ధోనీ వస్తాడో లేదో.

# బిజినెస్

## అమెరికా గ్రీన్ కార్డ్ సస్పెన్షన్‌పై టీసీఎస్ స్పందన..




అమెరికాలోని ట్రంప్ సర్కారు కొత్తగా తీసుకొచ్చిన గ్రీన్ కార్డ్ ప్రోగ్రామ్ (పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్)పై భారత ఐటీ దిగ్గజం టీసీఎస్ కీలక ప్రకటన చేసింది. యూఎస్ లేబర్ డిపార్ట్‌మెంట్ ఇచ్చే ఏ రకమైన ఆదేశాలనైనా పాటిస్తామని, అయితే ఈ నిలిపివేత తమ వ్యాపార కార్యకలాపాలపై గానీ, క్లయింట్ సేవలపై గానీ ఎలాంటి ప్రభావం చూపబోదని స్పష్టం చేసింది. అమెరికాలో తమ వ్యూహం ఎప్పుడూ స్థానిక అమెరికన్ ఉద్యోగుల నియామకంపైనే ఆధారపడి ఉంటుందని కంపెనీ తేల్చిచెప్పింది. గత రెండు సంవత్సరాల్లో తమ PERM (గ్రీన్ కార్డ్) అప్లికేషన్లు కేవలం సింగిల్ డిజిట్ (పది కంటే తక్కువ) లోనే ఉన్నాయని, కాబట్టి ఈ ప్రోగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం విధించడం వల్ల కంపెనీపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడదని టీసీఎస్ పేర్కొంది. అమెరికా అంతటా 31 ఆఫీసులు, డెలివరీ సెంటర్లలో స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని.. రాబోయే ఐదేళ్లలో అక్కడ మరో 15,000 మంది స్థానికులను ఉద్యోగాల్లోకి తీసుకోనున్నట్లు తెలిపింది. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలను, ఇమ్మిగ్రేషన్ సమస్యలను ఒకే కోణంలో చూడకూడదని ఐటీ పరిశ్రమల సమాఖ్య 'నాస్కామ్' పేర్కొంది. భారతీయ ఐటీ కంపెనీలు గడిచిన కొన్నేళ్లుగా H–1B వీసాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకుని, స్థానికులకే ప్రాధాన్యత ఇస్తున్నాయని చెప్పుకొచ్చింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వేన్స్, అమెరికా లేబర్ సెక్రటరీ కీత్ సోండర్లింగ్ తాజాగా ఈ నిలిపివేత (PERM Program Suspension) గురించి అధికారికంగా ప్రకటించారు. ఇందులో భాగంగా TCS, Infosys, Wipro, Cognizant, HCL, Capgemini లతో పాటు అమెరికన్ టెక్ దిగ్గజాలు Microsoft, Adobe లను కూడా PERM ప్రోగ్రామ్ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఆర్కుట్ రీఎంట్రీకి సన్నాహాలు..




సోషల్ మీడియా చరిత్రలో ఓ వెలుగు వెలిగి, కోట్లాది మందికి మధురమైన జ్ఞాపకాలను మిగిల్చిన ప్రముఖ ప్లాట్‌ఫాం ఆర్కుట్ మళ్లీ పునరుద్ధరించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సోషల్ నెట్‌వర్క్‌లను కేవలం వ్యాపార ప్రకటనలు, ఎంగేజ్‌మెంట్ కోసం కాకుండా.. నిజమైన స్నేహాలు, ఆరోగ్యకరమైన కమ్యూనిటీల నిర్మాణం కోసం మళ్లీ తీసుకొచ్చేందుకు ఆర్కుట్ వ్యవస్థాపకుడు అర్కుట్ బూయుక్‌కోటెన్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయన ప్రజల నుంచి మద్దతు కోరుతూ ఓ సరికొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించారు.

**ప్రస్తుత సోషల్ మీడియా తీరుపై విమర్శలు..**

ప్రస్తుత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు మనుషుల మధ్య నిజమైన సంబంధాలను పెంచడం మానేసి, కేవలం అటెన్షన్ కోసం అల్గారిథమ్‌లను డిజైన్ చేస్తున్నాయని అర్కుట్ తీవ్రంగా విమర్శించారు. 'ఇరవై ఏళ్లుగా యూజర్ల దృష్టిని ఆకర్షించడానికే ప్రాధాన్యతనిచ్చారు. అల్గారిథమ్‌లు యువతను బానిసలుగా మార్చాయి, వారిలో ఒంటరితనాన్ని, ఆందోళనను పెంచాయి' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఇంటరాక్షన్స్‌లో ఏఐ పెరుగుదల మానవ సంబంధాలను పూర్తిగా దెబ్బతీస్తోందని ఆయన కామెంట్ చేశారు. అయితే, 2004 జనవరిలో గూగుల్ ఇంజనీర్ అర్కుట్ బూయుక్‌కోటెన్ ఈ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మనుషుల మధ్య నిజమైన అనుబంధాలకు విలువనిచ్చే సరికొత్త నెట్‌వర్క్‌ను పునరుద్ధరించేందుకు యూజర్లు అధికారిక వెబ్‌సైట్ ద్వారా సైన్ అప్ అయి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# అమాంతం పెరిగిన గోల్డ్ రేట్స్..

కొన్ని రోజులుగా నిలకడగా ఉన్న బంగారం ధరలు నేడు భారత్‌లో ఒక్కసారిగా పెరిగాయి. మేలిమి బంగారం ధర అమాంతం రూ.1,100 మేర ఎగబాకింది. పండుగ సీజన్ సమీపిస్తున్న వేళ పుత్తడి ధరలు మరోసారి రూ.1.5లక్షల మార్కును దాటాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి ఉదయం 10.00 గంటల సయయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,710కు ఎగబాకింది. నిన్నటి ధరతో పోలిస్తే రూ.1,140 మేర పెరిగింది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,050 మేర పెరిగి రూ.1,38,150కు చేరుకుంది. వెండి ధర మాత్రం రూ.2.45 లక్షల (కిలో) వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

# రియాద్ సర్వీసులు రద్దు పొడిగింపు




సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో మారుతున్న భద్రతా పరిస్థితుల నేపథ్యంలో ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశా ఎయిర్ కీలక నిర్ణయం తీసుకుంది. రియాద్‌కు నడిపే విమానాల రద్దును అక్టోబర్ 10 వరకు పొడిగిస్తున్నట్లుగా ఇవాళ ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామని, రియల్ టైమ్ బేసిస్‌లో అంచనా వేస్తున్నామని ఆకాశా ఎయిర్ వెల్లడించింది.

**ప్రయాణికులకు కీలక సూచనలు..**

విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు పూర్తి రీఫండ్ పొందడానికి అర్హులను ఆకాశా ఎయిర్ ప్రతినిధులు తెలిపారు. ఈ మొత్తాన్ని 7 రోజుల్లోగా ప్రయాణీకులు చెల్లించిన అసలు ఖాతాకు జమ చేయనున్నారు. ప్రయాణీకులు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా తమ ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించారు. ట్రావెల్ పార్టనర్లు, ఏజెన్సీల ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణీకులు తదుపరి సాయం కోసం నేరుగా సంబంధిత ట్రావెల్ పార్టనర్‌ను సంప్రదించాలని ఆకాశా ఎయిర్ సూచించింది.

# గ్యాస్ సిలిండర్ ధరలు



గత కొన్ని నెలల కిందటే గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగి వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. మళ్లీ రీసెంట్ గా అక్టోబర్ 1 వ తారీకున వాణిజ్య ఎల్‌పీసీ సిలిండర్ వినియోగదారులకు గట్టి షాక్ తగిలింది. 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో రెస్టారెంట్లు, హోటళ్లకు మరింత భారం పడనుంది. అలాగే 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 62. 50 రూపాయలు పెంచి జనాలను మరింత నిరాశకు గురయ్యేలా చేసింది. కానీ గృహ వినియోగదాలకు ఎలాంటి నష్టం లేదు. 14. 2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం రూ. 994 గా నడుస్తుంది. మరీ పెంచిన ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

హైదరాబాద్: రూ. 3,065
విజయవాడ: రూ. 2, 932. 50
విశాఖపట్నం: రూ. 2, 827.50
ముంబై: రూ. 2, 764
చెన్నై : రూ. 2, 983
ఢిల్లీ : రూ. 2, 837
పట్నా : రూ. 3, 100




## డబ్బు కోసమే నటిగా మారాను..

కోలీవుడ్ స్టార్ బ్యూటీ శృతి హాసన్ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా తనదైన నటనతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. కేవలం హీరోయిన్‌గానే కాకుండా దర్శకురాలిగా, సింగర్‌గా తన టాలెంట్‌తో తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం ట్రైన్, ఆకాశంలో ఒక తార వంటి చిత్రాలతో బిజీగా ఉన్న శృతి హాసన్ తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాల గురించి, తన కెరీర్ ఆరంభం గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి గల అసలు కారణం డబ్బేనని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. స్వయంగా ఇండిపెండెంట్ మ్యూజికల్ ఆల్బమ్స్ చేసుకోవడానికి తనకు డబ్బులు అవసరం అయ్యాయని, సరిగ్గా అదే సమయంలో బాలీవుడ్ నుంచి 'లక్' చిత్రంలో నటించే అవకాశం రావడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.ఆ తర్వాత వరుసగా ఆఫర్లు రావడంతో అదే తన ప్రధాన వృత్తిగా మారిపోయిందని వెల్లడించారు. అలాగే చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించడం వెనుక కూడా ఆసక్తికరమైన నేపథ్యం ఉందని చెప్పారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సరిత వృత్తి పరంగా చాలా స్ట్రిక్ట్‌గా ఉంటారని తెలిపారు. అప్పట్లో నాన్నతో కలిసి షూటింగ్‌లకు వెళ్లేదాన్నని, ఆ సమయంలో ఆయన తెరకెక్కించిన 'హే రామ్' సినిమా కోసం అనుకోకుండా బాలనటిగా నటించాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు. కేవలం తండ్రి కోసమే ఆ చిత్రంలో నటించానని, అదే తనకు నటిగా తొలి అనుభవం అని శృతి హాసన్ స్పష్టం చేశారు.




## 'వెట్టువం'లో దుల్కర్ సల్మాన్ స్పెషల్ ఎంట్రీ..

కోలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ పా. రంజిత్ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా యాక్షన్ ఫిక్షన్ చిత్రం 'వెట్టువం' . ఆర్య, శోభితా ధూళిపాళ్ల, వి.ఆర్. దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ఇప్పటికే చాలావరకు పూర్తయినట్లు సమాచారం. ఈనేపథ్యంలో తాజాగా, ఈ చిత్రానికి సంబంధించి సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ మూవీ షూటింగ్ ముగిసిందనుకున్న తరుణంలో, దర్శకుడు పా. రంజిత్ చివరి నిమిషంలో ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు టాక్. సినిమాను భారీ స్థాయిలో మార్చడానికి, కథకు సరికొత్త హైప్ తీసుకురావడానికి మేకర్స్ మరో మూడు రోజుల పాటు అదనపు షూటింగ్‌ను ప్లాన్ చేశారట.ఈ మూడు రోజుల స్పెషల్ షూటింగ్ షెడ్యూల్‌లో మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కూడా పాల్గొనబోతున్న సమాచారం. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ ఒక పవర్‌ఫుల్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఈ సినిమాలో ఆయన పాత్ర తాలూకు ఇంపాక్ట్ ఏ రేంజ్‌లో ఉంటుందనే దానిపై ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'విక్రమ్' చిత్రంలో సూర్య చేసిన 'రోలెక్స్' గెస్ట్ రోల్ సినిమా కథను ఏ విధంగా మలుపు తిప్పిందో, 'వెట్టువం'లో దుల్కర్ సల్మాన్ చేసే క్యామియో రోల్ కూడా సరిగ్గా అదే స్థాయిలో ప్రేక్షకులను థ్రిల్ చేస్తుందని ప్రచారం జరుగుతోంది.



## డార్లింగ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టలలో 'ఫౌజీ' ఒకటి. 'సీతారామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీ 1940ల నాటి స్వాతంత్ర్య పూర్వ కాలం నేపథ్యంతో తెరకెక్కబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా.. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మాతలు రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ భారీ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. చిత్రీకరణ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్ 3న రిలీజ్ కాబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా వాయిదా పడినట్లు క్లారిటీ ఇచ్చారు టీమ్. దీంతో ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తుండగా.. తాజాగా దీనికి సంబంధించి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఫౌజీ చిత్రంపై పూర్తి దృష్టి సారించగా..
సినిమా విడుదల తేదీని వాయిదా వేసినప్పటికీ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న ఒక ప్రత్యేక 'గ్లింప్స్'ను రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారట టీమ్. అలాగే ప్రభాస్, సందీప్
రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' నుంచి కూడా అక్టోబర్ 23న అఫీషియల్ పోస్టర్‌ను డిజైన్ చేశారట మేకర్స్. ఈ లుక్‌తో ఫ్యాన్స్‌కు పిచ్చేక్కడం ఖాయం అని సినీ వర్గాల నుంచి టాక్.

## జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న టీమ్



విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా, కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా తెరకెక్కుతున్న మూవీ 'జనవరి 12 విడుదల'. హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన లేటెస్ట్ అప్డేట్ వచ్చింది.
ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. నటీనటులు, సాంకేతిక బృందం అంతా కలిసి పాల్గొంటున్న మరో ఆసక్తికరమైన తాజా షెడ్యూల్ ఈ రోజు ఊటీలో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ ప్రక్రియలో 85% పూర్తవుతుందని అంచనా వేస్తున్న చిత్ర బృందం.. తద్వారా 2027 సంక్రాంతికి సినిమా విడుదలకు ఇది మరో అడుగు దగ్గరగా తీసుకువెళ్తుంది ధీమా వ్యక్తం చేస్తున్నారు. 'బావ బమ్మర్ది సౌజన్యంతో' అనే ట్యాగ్ లైన్‌తో రూపొందుతోన్న ఈ మూవీకి జీ.వీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నాడు. పూర్తి స్థాయి ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. అనీల్ మామాకు వచ్చే సంక్రాంతికి మరో బ్లాక్ బస్టర్ లోడింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు అభిమానులు.




## వార్ మోడ్ ఆన్..

భారీ సెట్లు, అద్భుతమైన విజువల్స్, సామాజిక సందేశంతో కూడిత కథాంశాలతో ఒకప్పుడు తన సినిమాలతో భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన దర్శకుడు శంకర్ నుంచి వచ్చిన చిత్రం 'భారతీయుడు'. విశ్వసనీయ నటుడు కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించి కొత్త రికార్డులు సృష్టించింది. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'భారతీయుడు 2' మాత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోవడంతో పరాజయం చెందింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'భారతీయుడు 3' పై పడింది. అయితే.. రెండో భాగం హిట్ కాకపోవడంతో మూడో భాగం ఉండదని అంతా భావించారు. కానీ అందరిని ఆశ్చర్యపరుస్తూ భారతీయుడు 3ని రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించింది నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.ఈ క్రమంలోనే తాజాగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ భారీ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భారతీయుడు 3: వార్ మోడ్' నుంచి సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'అవినీతిపై ఏమాత్రం సహనం లేని సేనాపతి మళ్లీ తిరిగివచ్చాడు.. సరికొత్త యుద్ధం మొదలైంది!' అంటూ షేర్ చేసిన ఈ పోస్టర్ ప్రజెంట్ వైరల్ అవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇదిలా ఉంటే.. భారతీయుడు 2 రిలీజ్ ప్రమోషన్స్‌లో భాగంగా.. 'నాకు పార్ట్ 3 అంటే చాలా ఇష్టం. కొందరు నేను ఫస్ట్ పార్ట్‌ను ఇష్టపడతానని చెబుతారు, మరికొందరు సెకండ్ పార్ట్‌ను ఇష్టపడతానని చెబుతారు. కానీ నాకు ఇష్టమైనది మాత్రం ఇండియన్ 3' అంటూ కమల్ హాసన్ చేసిన కామెంట్స్ ఈ సందర్భంగా మరోసారి వైరల్ అవుతుండగా.. పార్ట్ 3 కథను శంకర్ ముందుగానే సిద్ధం చేసుకున్నాడని, ఈసారి హిట్ గ్యారెంటీ అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.



## ఇకనుంచి మరోలెక్క..

ఇప్పటి వరకు గ్లామర్ పాత్రల్లో ఎక్కువగా కనిపించిన బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ దిశా పటాని.. ఇకపై రూటు మార్చబోతున్నట్లు చెప్పుకొచ్చింది. ఆమె ప్రేక్షకులకు పరిచయమైన తొలి చిత్రం 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ'. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తను ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుర్తుచేసుకుంటూ.. 'ఈ పదేళ్ల నా సినీ జీవితంలో విభిన్నమైన అనుభవాలు నాను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయి. ఇప్పటివరకు నేను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించాను. కానీ ఇకపై నా కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నా. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. అందుకే ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, నాలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నా' అన్నది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా పటాని చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.




## 'సంబరాల ఏటిగట్టు' గ్లింప్స్ మామూలుగా లేదుగా!

మెగా మేనల్లుడు సాయిదుర్గా తేజ్ హీరోగా కొత్త డైరెక్టర్ రోహిత్ కేపీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'సంబరాల ఏటిగట్టు' . హనుమాన్ వంటి గ్లోబల్ బ్లాక్‌బస్టర్‌ను అందించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే టాకీ పార్ట్ షూటింగ్ ముగించుకుని పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం నుంచి తాజాగా రిలీజ్ అయిన 'అసుర ఆగమనం' స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. విడుదలైన వీడియోలో సాయిదుర్గా తేజ్ మునుపెన్నడూ చూడని అత్యంత రగ్గడ్, ఊరమాస్ అవతారంలో కనిపించారు. బానిసత్వం, గనులు, అణచివేత నేపథ్యంలో సాగే స్టోరీతో.. ఒక యోధుడిలా తిరుగుబాటు బావుటా ఎగరేసే పాత్రలో తేజ్ లుక్ పూనకాలు తెప్పించేలా ఉంది. "అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం!" అంటూ గంభీరమైన వాయిస్‌తో కత్తిని గాల్లోకి లేపుతూ తేజ్ ఇచ్చిన ఎంట్రీ గ్లింప్స్‌కే మెయిన్ హైలైట్‌గా నిలిచింది.బీజే అజనీష్ లోక్‌నాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అద్భుతమైన విజువల్స్ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించాయి. ఈ చిత్రంలో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తుండగా, త్వరలోనే పాటల రిలీజ్‌కి రంగం సిద్ధం చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అత్యంత క్రేజీగా రూపొందుతున్న 'సంబరాల ఏటిగట్టు'ను పండుగ కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురానున్నారు. సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ ఉన్నప్పటికీ, కంటెంట్‌పై ఉన్న అమితమైన నమ్మకంతో మేకర్స్ ఈ బోల్డ్ డెసిషన్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ గ్లింప్స్ చూస్తుంటే సాయిదుర్గా తేజ్ ఖాతాలో కెరీర్ బెస్ట్ హిట్ పడటం ఖాయంగా కనిపిస్తోందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**